ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 15, జూలై 2025 16 పేజీలు





# రైతు సంక్షేమమే ప్రజాపాలన ధ్యేయం..

2 లో..

కూసుమంచి, జులై 14 (ప్రభాతవార్త) : కృష్ణా నది నీటిని తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వినియోగించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సీఎం, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, కూసుమంచి మండలంలో సోమవారం పర్యటించి, పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు ఖరీఫ్ సాగుకు సాగు నీటిని విడుదల చేసారు.


- రైతు సుభిక్షంగా ఉన్నది కాంగ్రెస్ పాలనలోనే..
- అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చినా..
- ఒడివడిగా అడుగులేస్తున్నాం..
- కాంగ్రెస్ అంటేనే రైతు రాజ్యం..
- పెట్టుబడి సాయం సరైన సమయంలో వేశాం

- సద్వినియోగం చేసుకుని, సంబురంగా సాగాలి
- బీఆర్ఎస్ పాలన రైతులకు శాపమైంది..
- నాడు వరి వేస్తే ఉరే అన్నారు.. నేడు ధాన్యాగారంగా వెలుగొందుతున్న తెలంగాణ
- గంగమ్మకు హారతి పట్టిన అమాత్యులు

సాగర్ ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి

## కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి ప్రజా జీవనంలో కలవండి

### మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ పేరుతో చర్లలో వెలసిన వాల్ పోస్టర్లు



చర్ల ,జులై 14,( ప్రభాతవార్త ) అడవిలో ఉండి అన్నలు ఏం సాదించేది లేదని కాలం చెల్లిన సిద్ధాంతాలు వీడి జనజీవన స్రవంతిలో కలిపోవాలని మావోయిస్టు ఆత్మపరి రక్షణ ప్రజాఫ్రంట్ పేరిట చర్లలో వాల్ పోస్టర్లు సోమవారం రాత్రి వెలిసాయి.

4వ పేజీలో...


## ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఇప్పిస్తామంటూ వసూళ్ల దందా



2 లో..

లబ్ధిదారులు అధికారులకు ఫిర్యాదు చేసినట్టు సమాచారం
అక్రమ దందాకు అడ్డాగా మారిన మండల కేంద్రం

చంద్రుగొండ ప్రభాతవార్త : మండల కేంద్రంలోని అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ఆ పార్టీ నాయకులు మరియు వారి అనుచరులు ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు త్వరగా ఇప్పిస్తామంటూ వసూలు దందా జోరుగా సాగుతున్నట్లు సమాచారం.




## సంస్థకి నష్టం జరగనివ్వం..



ప్లవరింగు బొంగులను పరిశ్రమలకు విక్రయిస్తాం...
ఎఫ్డిసి ఎండి సునీత భగవతీ...

సత్తుపల్లి ప్రభాతవార్త : సత్తుపల్లి అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డిపోలో అమ్మకం కానీ నిల్వ ఉన్న ఫ్లవరింగ్ బొంగులు విషయంలో పరిశ్రమలకు అమ్మి కార్పొరేషన్‌కు నష్టం జరగకుండా చూస్తామని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సునీత బి భగవతీ చెప్పారు. వార్త దినపత్రికలో సత్తుపల్లి డిపోలో అమ్మకాలు కానీ కోటి రూపాయలు విలువైన ఫ్లవరింగ్ ఎదురు బొంగులు అనే వార్త సోమవారం ప్రచురించడంతో స్పందించిన వారు సత్తుపల్లి ఎఫ్‌డిసి డిపోలోని ఫ్లవరింగ్ వేదురు బొంగులను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సునీత బి భగవతీ, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ డి వెంకటరెడ్డిలు సోమవారం పరిశీలించారు.

2వ పేజీలో...

# రైతు సంక్షేమమే ప్రజాపాలన ధ్యేయం..

**కూసుమంచి, జులై 14 (ప్రభాతవార్త) :** కృష్ణా నది నీటిని తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వినియోగించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సీఎం, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, కూసుమంచి మండలంలో సోమవారం పర్యటించి, పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు ఖరీఫ్ సాగుకు సాగు నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాగార్జున సాగర్ జోన్ 2, పాలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగునీరు నేడు విడుదల చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగం, విద్యుత్, బహుళ సార్థక ప్రాజెక్టులకు మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డనాడు ధనిక రాష్ట్రంగా ఉండి, నేడు ఇంతటి దుర్భర పరిస్థితి ఎదురైనా పరిపాలనా క్రమంలో ఒక్కొక్క మెట్టు అధిగమిస్తూ వస్తున్నామన్నారు. గత పాలకులు సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్ రావు చేసిన తప్పిదాలను, కేటీఆర్ సమర్థిస్తూ, వీరిద్దరినీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వెనకేసుకు రావడంవల్లే రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదన్నారు. ఉత్పత్తి దారులు 65శాతం రైతులే...తెలంగాణ రాష్ట్రంలో ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడంలో రైతాంగం 65శాతంమంది వ్యవసాయం పై ఆధారపడి ఉన్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని తెలిపారు. వరి వేస్తే ఉరే అన్న గత పాలకుల పాలనపై విసుగు చెందిన ప్రజలు తమను ప్రస్తుత స్థానంలో కూర్చోబెట్టారని, నేడు సాగర్ జలాలు విడుదల చేసే అవకాశం కల్పించిన ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు. రైతు ముఖంలో ఆనందం ఉంటేనే రాష్ట్రంలో ప్రతి ఒక్కరి కడుపు నిండుతుందన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు వద్ద రాయలసీమ నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ ప్రాజెక్టు జోన్ 1, 2 ప్రాంతాలు ఇబ్బందులకు గురి అవుతాయని పదే పదే అప్పటిలో చెప్పినప్పటికి గత ప్రభుత్వం నిరక్ష ్యం వహించిందని, ఏపీ ప్రభుత్వం శ్రీశైలం నుంచి రోజుకు 11 టీఎంసీల నీరు తరలించేందుకు నిలువ ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం సహకరించిందని డిప్యూటీ సీఎం ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. కృష్ణ నది పై పెండింగ్ ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్, పాలమూరు రంగారెడ్డి ఎస్.ఎల్.బీ.సీ. వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు నూతనంగా నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు ప్రభుత్వం నిర్మిస్తుందని, కృష్ణా నదిలో వీలైనంత మేరకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న 2 లక్షల 53 వేల ఎకరాల నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేశామని అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని, నాగార్జునసాగర్ ప్రధాన కాలువ, అనేక యూటీ లు కొట్టుకు పోయాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చేశామని తెలిపారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని, క్రమ పద్ధతిలో 5 రోజులలో పూర్తి సామర్థ్యంతో నీటి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో కృష్ణ బేసిన్ లో కర్ణాటక, మహారాష్ట్రలలో కురుస్తున్న కుంభవృష్టి వర్షాలతో ముందుగా శ్రీశైలం, నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో 15 రోజులు ముందుగానే వరద ప్రవాహాలు వచ్చాయని తెలిపారు. రైతును రాజు చేసేందుకు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఒకే విడతలో రైతు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే ప్రజా ప్రభుత్వం ఆ సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల విడుదల చేసిందని అన్నారు. వరి పంటను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తూ సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాళ్ కు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# సంస్థకి నష్టం జరగనివ్వం..

## ప్లవరింగు బొంగులను పరిశ్రమలకు విక్రయిస్తాం...

## ఎఫ్డిసి ఎండి సునీత భగవతీ... వార్తకు స్పందన

**సత్తుపల్లిజూలై 14ప్రభాతవార్త :** సత్తుపల్లి అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డిపోలో అమ్మకం కానీ నిల్వ ఉన్న ప్లవరింగ్ బొంగులు విషయంలో పరిశ్రమలకు అమ్మి కార్పొరేషన్ కు నష్టం జరగకుండా చూస్తామని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సునీత బి భగవతీ చెప్పారు. వార్తదినపత్రికలో సత్తుపల్లి డిపోలో అమ్మకాలు కానీ కోటి రూపాయలు విలువైన ప్లవరింగ్ ఎదురు బొంగులు అనే వార్త సోమవారం ప్రచురించడంతో స్పందించిన వారు సత్తుపల్లి ఎఫ్ డి సి డిపో లోని ప్లవరింగ్ వేదురు బొంగులను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సునీత బి భగవతీ, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ డి వెంకటరెడ్డిలు సోమవారం పరిశీలించాలి. అనంతరం డిఎం కార్యాలయంలో వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు. డిపోలో ప్లవరింగు బొంగులు 33 లక్షల గాను ఇప్పటివరకు వేలం పాటల ద్వారా 29 లక్షల బొంగులు మేర అమ్మకాలు చేయడం జరిగిందని, ఇంకా డిపోలో నాలుగు లక్షల బొంగులు మేర నిల్వ ఉన్నాయని వారు చెప్పారు. ఈ ఏడాది ఎదురు బొంగులు సప్లై ఎక్కువ అయ్యి డిమాండు తక్కువ ఉండటం వల్ల అమ్మకాలు గాక మిగిలిపోయాయి అని ఎండి సునీత బి భగవతి అన్నారు. అయినప్పటికీ తాము కార్పొరేషన్కు నష్టం రాకుండా మిగిలిపోయిన నాలుగు లక్షల బొంగులు పరిశ్రమలకు కట్స్ చేసిటన్నేజీ చొప్పున విక్రయించడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రతి యాట డిపో కి 12 లక్షలు నుంచి 15 లక్షల వరకు బొంగు వస్తుండేదని ఈ ఏడాది ప్లవరింగ్ బొంగు 33 లక్షలు ఆకస్మికంగా వచ్చేటప్పటికి సప్లై ఎక్కువ అయ్యి దీని డిమాండ్ తగ్గటంతో అమ్మకాలు కాక నిల్వ ఉండిపోయిందని ఎండి చెప్పారు.రూ80 కోట్లు ఖర్చుతో కొత్తగా ప్లాంటేషన్లు....202526 సంవత్సరానికి గాను రాష్ట్రంలో కొత్తగా 1783 హెక్టార్ల విస్తీర్ణంలో రూ 80 కోట్లు ఖర్చు చేసి కొత్తగా ప్లాంటేషన్లో ఏర్పాటు చేస్తున్నట్లు ఎఫ్ డి సి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సునీత బి భగవతి చెప్పారు. ఈ ప్లాంటేషన్లలో జామాయిలు, వేదురు, జీడి మామిడి మొక్కలు వేసి పెంచుతున్నట్లు ఆమె చెప్పారు. ప్రతి సంవత్సరం అటవీ అభివృద్ధి సంస్థకు వెదురు, జామాయిలు, జీడి, ఎకో టూరిజం వివిధ రకాల వాటిపై రూ 310 కోట్లు ఆదాయం వచ్చేదని, ఈ ఏడాది సంస్థకు 175 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం ఉందని ఆమె చెప్పారు. అటవీఅభివృద్ధి కార్పొరేషన్కు ఆదాయాలు వచ్చే విధంగా కృషి చేస్తున్నామని దీనిలో భాగంగా కల్లూరు పెనుబల్లి మండలాల మధ్యలో ఉన్న కనిగిరి గుట్టల్లో ఎకో టూరిజం పేరుతో అభివృద్ధి చేస్తే, ఆదాయం వస్తుందా లేదా అని పరిశీలిస్తున్నామని ఆమె చెప్పారు. అలాగే ప్లాంటేషన్లలో గ్రౌండ్లో పైపులైన్లు వేయటానికి ప్రణాళిక పూర్తి చేస్తున్నామని ఈ సందర్భంగా సునీత బి భగవతి చెప్పారు. సత్తుపల్లి డివిజన్లోని గండుగులపల్లి రేంజిలోని బాలరాజు గూడెంలో కొత్తగా వేసిన ప్లాంటేషన్లను ఎండి సునీత బి భగవతి, చీఫ్ జనరల్ మేనేజర్ డి వెంకట్ రెడ్డి పరిశీలించారు. ఆమె వెంట అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చీఫ్ జనరల్ మేనేజర్ డి వెంకట్ రెడ్డి, రీచర్చి డెవలప్మెంట్ కన్సల్టెంట్ డాక్టర్ కే శ్రీనివాస్, సత్తుపల్లి డి ఎం జి గణేష్, లు ఉన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు

# ఇప్పిస్తామంటూ వసూళ్ల దందా

### లబ్ధిదారులు అధికారులకు ఫిర్యాదు చేసినట్టు సమాచారం

### అక్రమ దందాకు అడ్డాగా మారిన మండల కేంద్రం

**చంద్రుగొండ ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ఆ పార్టీ నాయకులు మరియు వారి అనుచరులు ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు త్వరగా ఇప్పిస్తామంటూ వసూలు దందా జోరుగా సాగుతున్నట్లు సమాచారం అధికారుల దృష్టికి వెళ్లే స్థాయికి బాధితులు. వెళ్లారు అంటే వీరి అక్రమ వసూళ్ల దందా ఏ స్థాయికి చేరిందో చెప్పనవసరం లేదు అనుకుంటా.. చంద్రుగొండ మండలంలో ఇందిరమ్మ ఇల్లు మొదటి పేస్ లో కొన్ని గ్రామా పంచాయితీలల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని. అక్రమ వసూలు చేసి అడ్డంగా దొరికిపోయి అడ్రస్ లేకుండా పోయిన అధికార పార్టీ ముఖ్య నాయకులను మరవక ముందే మండల కేంద్రంలో మరోసారి ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు త్వరగా ఇప్పిస్తామని లబ్ధిదారుల నుండి అధికార పార్టీ చోట నాయకుల కొందరు వేల ల్లో వసూళ్లు చేస్తున్న ఘటన వెలుగులోనికి వచ్చింది.ఆ నోట ఈ నోట పడి చివరకు ప్రభాతవార్త దృష్టికి రావడంతో ప్రభాతవార్త ఆరా తీయగా ఆసక్తికరమైన నిజాలు వెలుగులోనికి వచ్చాయి. మండల కేంద్రంలోని ముఖ్య నాయకులకు కొందరు అనుచరులుగా ఉన్న చోట నాయకులు కొందరు గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుఇండ్లకు వెళ్లి మీకు త్వరగా ఇండ్ల బిల్లులు కావాలి అంటే పెద్ద సార్ కి రూ 10 వేల రూపాయలు డబ్బులు ఇస్తేనే మీకు బిల్లులు త్వరగా వస్తాయి అంటూ వారి నుండి సుమారు పదివేల నుండి రూ 30 వేల వరకు అక్రమ వసూళ్ల దందా చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి వారిపై స్థానిక సంబంధిత అధికారులకులబ్ధిదారులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం సాక్షాత్తు మండల కేంద్రంలో.. అది మళీ... తాసిల్దార్ కార్యాలయాకి ఎటు చూసినా కూత వేటు దూరంలో ఈ దందా జరగటం సోచానీయం ఇకపోతే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆందోళనలో ఉన్నారు డబ్బులు ఇవ్వకపోతే బిల్లులు చేస్తారో లేదో అని అయోమయంలో అడిగినంత.... కాకపోయినా ఎంతో కొంత మేర ముట్ట చెపుతున్నట్లు తెలుస్తుంది మరికొందరు నిరాకరిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి ఈ దందా. మండల కేంద్రంలో బహిరంగానే కొనసాగిస్తున్నారు అని ఈ దందా అంత మా దృష్టికి వచ్చింది అంటూఅధికారులు అధికార పార్టీ ముఖ్య నాయకుల దృష్టికి చేర వేయగా ఆ నాయకుడు మా అనుచరులే కాదు మిగిలిన వారు కూడా వసూళ్లు చేస్తున్నారు అని తెలవడంతో ఆ అధికారి ఆశ్చర్యపోయినట్లు విశ్వాసనీయ సమాచారం ఇకపోతే మండలంలో ఇందిరమ్మ ఎంపికలో అడ్డంగా దొరికిపోయిన నాయకులు వారి వంకర బుద్ధి మరో మారు బయట పెడుతున్నట్లు తెలుస్తుంది మేము ఇందరమ్మ కమిటీ లోనే ఉన్నాం మేము చెప్పింది జరుగుతది అంటూ పేరు చీకటి దందాకు తెరలేపి లబ్ధిదారుల నుండి బలవంతపు వసూలు చేసే పనిలో పడినట్లు తెలుస్తుంది.. మరికొందరు ముఖ్య నాయకులు అయితే నాయకుల ముసుగులో ఉండి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ అధికార పార్టీని అబస్ పాల్ చేస్తున్న ఆనాయకుల ను వారి అనుచరులను పట్టుకుని పనిలో మండల ముఖ్య నాయకులు ఉన్నట్లు తెలుస్తుంది. అక్రమ వసూళ్లపై సంబంధిత అధికారిని వివరణ కోరగా మండల కేంద్రంలో కొందరు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి అక్రమ వసులకు పాల్పడుతున్నారని తమ దృష్టికి కూడా వచ్చింది అన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల అక్రమ వసులు దందాపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా అన్నారు.నియోజకవర్గ ఎమ్మెల్యే జారే మండలంలో జరుగుతున్న అక్రమ వసూళ్లపై జాగ్రత్త పడకపోతే రాబోయే పంచాయితీ ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించక తప్పదు అంటూ కొందరు నాయకులు హెచ్చరిస్తున్నట్లు తెలుస్తుంది ఇకపోతే మండలంలో అధ్యక్ష పదవి. ఎవరిని వరిస్తుందో అని అగ్ర కులానికి చెందిన కొందరు. ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎవరికివారు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు .. అధిష్టానం ఆలోచించి అధ్యక్ష పదవిని పార్టీలు మారే వారినో. అధిష్టానాన్ని గౌరవించని వారికో. పార్టీ పగ్గాలు ఇస్తే పార్టీ మండలంలో బ్రస్టు పట్టడం ఖాయమని పలువురు ఆ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు ఏది ఏమైనా మండల హెడ్ క్వార్టర్ లోనే ఉన్న మంచి నాయకుడికి పార్టీ పగ్గాలిస్తే మండలంలోని నాయకులు అందరకు అందుబాటులో ఉంటూ పార్టీ మరింత బలపడుతుందని మండలంలో ఎక్కువ నాయకులు చర్చించుకుంటున్నారు చూడాలా మరి ఎమ్మెల్యే జారే చంద్రుగొండ మండలం పై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు వేచి చూడాల మరి. ఏది ఏమైనా.. అధ్యక్ష పదవిని మాత్రం. ఆచి తూచీ ఎంపిక చేస్తే బాగుంటుందని తెలుస్తుంది.

# ఐఈడి పేలి ముగ్గురికి గాయాలు

**చర్ల ,జులై 14,( ప్రభాతవార్త )**

చత్తీస్‌గఢ్ రాష్ట్రం మద్దేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ధంగోల్ గ్రామానికి చెందిన కొందరు పుట్టకొక్కుల (మస్రూమ్స్) కోసం అటవి ప్రాంతానికి వెళ్లిన క్రమంలో అప్పటికే ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ వచ్చే భద్రతా బలగాలను లక్షంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన ఐఈడి బాంబు పేలి ధంగోల్ గ్రామానికి చెందిన కుడియం కవిత కొర్సే సంతోష్ చిదెం కన్నయ్యలకు తీవ్రగాయాలైయ్యాయి.వీరిని హుటాహుటిన బీజాపూర్ జిల్లా



వైద్యశాలకు తరలించారు.బర్మర్ తుపాకులు స్వాధీనంబీజాపూర్ జిల్లా జేగురుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకల్గూడెమ్ పుల్పంపార డిఆర్జీ సిఆర్పీఎఫ్ 150 బెటాలియన్ సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.ఈ క్రమంలో మావోయిస్టులు అడవిలో దాచి ఉంచిన నాలుగు బర్మర్ తుపాకులను కనిపెట్టి వాటిని స్వాధీనం చేసుకున్నారు.జిల్లా పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# హత్యకేసులో నిందితుడు రిమాండ్..

**- విలేకరుల ఎదుట ప్రవేశపెట్టిన ఏసీపీ రెహమాన్..**

**- 24 గంటల్లో కేసు చేదించిన ఎస్సై సూరజ్‌ను ప్రశంసించిన ఏసీపీ, సీఐ**



**కొనిజర్ల జూలై 14 ప్రభాతవార్త:**

మండల పరిధిలో గల విక్రమ్ నగర్ గ్రామానికి చెందిన, భార్యను హత్య చేసిన భర్త ఘటన వెలుగులోకి వచ్చిన వార్త విధితమే. ఇట్టి ఘటనకు సంబందించిన ప్రధాన నిందితుడు గుగులోత్ మదన్ ను స్థానిక కొణిజర్ల మండల పోలీస్ స్టేషన్లో వైరా ఏసీపీ రెహమాన్, సీఐ సాగర్,ల సమక్షంలో మీడియా ముందు ప్రవేశ పెట్టి వివరాలు వెల్లడించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడు కొణిజర్ల మండల పరిధిలో విక్రమ్ నగర్ గ్రామానికి చెందిన వివహిత గుగులోత్ హాస్లీ కి బలవంతంగా విషం పోసి హత్య చేసిన తన భర్త గుగులోత్ మదన్ తో పాటు ఇద్దరు ప్రధాన మిత్ర నిందితులు తమ్మీశెట్టి నరసింహారావు, చల్లా నాగేశ్వరరావు లు ఉండగా వారిలో హాస్లీ భర్త మందున్ ను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకొని సోమవారం మీడియా ముందు ప్రవేశపెట్టడం జరిగిందని, మిగతా ఇద్దరు నిందితులు పరరీలో ఉన్నట్లు తెలిపారు. పోలీస్ కంప్లీట్ వచ్చిన ఇరవై నాలుగు గంటల్లోనే నిందితుణ్ణి పట్టుకొని కేసు చేదించిన స్థానిక కొణిజర్ల ఎస్సై గుగులోత్ సూరజ్ ను ప్రశంసించినారు. అనంతరం నిందితుణ్ణి కోర్టులో హాజరు పరచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పల్లిపాడులో ట్రాపిక్ సమస్యకి అడ్డంకిగా మారిన ఆటోలు..



**కొణిజర్ల జూలై 14 ప్రభాతవార్త:**

మండల పరిధిలో గల పల్లిపాడు గ్రామ ప్రధాన కూడలిలో హైవే రోడ్డును దాటటానికి 15నుంచి 30 నిమిషాల సమయం పడుతుంది. దీనికి ప్రధాన కారణం ప్యాసింజర్ ఆటోలు. ప్రయాణికులను ఎక్కించుకొనేందుకు పల్లిపాడు మెయిన్ సెంటర్ లో పల్లిపాడు లోపలికి వెళ్ళే రోడ్ కి అడ్డంగా ఒక దాని వెనుక ఒకటి ఆపి ప్రయాణికులు నిండే వరకు అక్కడ నుంచి ఆయా ఆటోలు కదలక పోవడంతో ట్రాపిక్ సమస్య మరింత తీవ్రంగా పెరగడమే కాకుండా, యాక్సెంట్ లు జరగడానికి ప్రధాన కారణం అవుతున్నాయి. ఇదే సెంటర్లో గతంలో ఎన్నో యాక్సిడెంట్స్ కాగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు కొంత మంది తీవ్రంగా గాయపడిన సందర్భాలు లేకపోలేదు. ఇటు ఆటో వాళ్ళకి చాలా సందర్భాల్లో చెప్పినా వారు ఆటోలను ఎప్పటిలానే రోడ్డుకి అడ్డంగా ఆపుతున్నారని పలువురు ప్రజల వాపోతున్నారు. ఆటో వాళ్ళు కూడా ప్రజా సమస్యను దృష్టిలో పెట్టుకొని ఎవరికీ ఇబ్బంది కలుగకుండా చూసుకుంటే సమస్య ఉండేది కాదని తెలిపినారు. వెంటనే సంబందిత పోలీస్ వారు దృష్టి సారించి సమస్య పరిష్కారమయ్యేలా కృషి చేసి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ ను నియంత్రణ చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

**- పోలీసుల అదుపులో నలుగురు, పరారీలో ఆరుగురు**



**ఇల్లెందుటౌన్, జూలై 15, ప్రభాతవార్త:**

పట్టణంలోని స్టేషన్ బస్తి ఏరియాలో పేకాట స్థావరంపై సోమవారం ఇల్లందు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి దాడి చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు, మరో ఆరుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పేకాటరాయుళ్ల వద్ద నుంచి రూ. 4 వేలు నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న వారిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. చట్ట వ్యతిరేకమైన పేకాటను ఎవరైనా ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.3.32 కోట్ల విలువ గంజాయి కాల్చివేత..

**- కొత్తగూడం జి ల్లాలోని 482 కేజీలు, ఖమ్మం జిల్లాలోని 182 కేజీల గంజాయి దాహనం**



**కొత్తగూడెం క్రైం, జూలై 14 - ప్రభాతవార్త:**

ఖమ్మం, భద్రాది కొత్తగూడెం జిల్లాలోని ఎక్సైజ్ స్టేషన్లలో పలు కేసుల్లో పట్టుకున్న 664 కేజీల గంజాయిని సోమవారం దహనం చేశారు. కాంట్రాబ్యాండ్ డిస్పోజల్ అధికారి ఖమ్మం జి ల్లా డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు ఎక్సైజ్ స్టేషన్ హౌజ్ అధికారులు వారి వద్ద వివిధ కేసుల్లో నిల్వ ఉన్న గంజాయిని తీసుకొచ్చి తల్లాడ మండలం గోపాల్‌పేటలో ఉన్న ప్రభుత్వ అమోదిత ఏడూబ్ల్యుఎం కన్సటింగ్ లిమిటెడ్‌లో దాహనం చేశారు. దాహనం చేసిన 664 కేజీల విలువ రూ.3.32 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్లు

**కొత్తగూడెం క్రైం, జూలై 14 - ప్రభాతవార్త:**

మావోయిస్టులు మారండి... కాలం చెల్లిన సిద్దాంతాలకు స్వస్తి పలకండి... జనజీవన స్రవంతిలో కలవండంటూ సోమవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో వాల్ పోస్టర్లు దర్శనమివ్వడం చర్చనీయాంశంగా మారింది. త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ ఆవరణలో, లక్ష్మీదేవిపల్లి మండలంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా మావోయిస్టులు మారండంటూ మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజాఫంట్ తెలంగాణ వాల్ పోస్టర్లు అంటించడం జరిగింది. రైల్వే స్టేషన్ ఎంట్రెన్స్, గోడలతో పాటు నాలుగు, ఐదు చోట్ల వాల్ పోస్టర్లను అంటించారు. ఇందులో మావోయిస్టులకు వ్యతిరేకంగా పొందుపర్చిన సమాచారం ఉంది. మావోయిస్టు అగ్రనాయకులతో పాటు అందరు మావోయిస్టులు మారాలని, అడవిని వీడి ప్రజల్లోకి రండీ, ప్రజాస్వామిక గొంతుకకండి అంటూ నినదించారు.









## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చర్ల, జూలై14, (ప్రభాతవార్త) :**



చర్ల మండలంలో సుబ్బంపేట పంచాయితీ పరిధిలోని గొల్లగూడెం గ్రామసమీపంలో అటుగా వస్తున్న పాదచారిని టిప్పర్ (లారి) ఢీ కొనడంతో గొల్లగూడెం గ్రామానికి చెందిన మడకం రామకృష్ణ తలకు ఒంటిపై తీవ్రగాయాలైయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు హుటాహుటిన వైద్యశాలకు తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు వైద్యాధికారి తెలిపారు. ఆదివారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పాము కాటుకి గురై వివాహిత మృతి

**పెనుబల్లి, జూలై 14, ప్రభాతవార్త :**





పాము కాటుకి గురై వివాహిత మృతి చెందిన సంఘటన పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన గరిడి నాగేశ్వరరావు భార్య విజయలక్ష్మి (35) పాము కాటుతో మృతి చెందింది. సోమవారం తెల్లవారు జామున నిద్ర లేచి ఇల్లు ఉడుస్తుండగా మెస్ గేటు వద్ద ఉన్న పాము ఆమె పాదం బొటన వేలిని కరవడంతో తీవ్ర అస్వస్థకు గురైంది. కుటుంబ సభ్యులు హుటాహుటిన తిరువూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా ఆసుపత్రికి చేరుకున్న లోపే మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. దీంతో ముత్తగూడెం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న సిమెంట్ ట్యాంకర్

**- డ్రైవర్‌తో సహా ఐదుగురు ప్రయాణికులకు గాయాలు**

**కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త :**

ఆర్టీసీ బస్సును సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో డ్రైవర్ తో సహా ఐదుగురు ప్రయాణికులు గాయపడిన సంఘటన కామేపల్లి క్రాస్ రోడ్ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. అందుకు సంబం ధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి . ఖమ్మం నుండి ఇల్లందువైపు వెళుతున్న ఆర్టీసీ బస్సును వెనుక నుండి సిమెంట్ ట్యాంక ర్ వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో బస్సులో ప్రయాణిస్తు న్న డ్రైవర్ ఎన్.అంజి, ప్రయాణికు లు వర్ష రమాదేవి, శ్రీవిద్య, భూ క్యా శౌర్య, వర్షా ఎతిషా, గుడిమెట్ల నాగభూషణం గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు చికిత్స నిమి త్తం ఖమ్మం ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి కేసును విచారిస్తు న్నారు.










# కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి ప్రజా జీవనంలో కలవండి

**-మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ పేరుతో చర్లలో వెలసిన వాల్ పోస్టర్లు**

**చర్ల,జులై 14 , ( ప్రభాతవార్త ) :**
అడవిలో ఉండి అన్నలు ఏం సాధించేది లేదని కాలం చెల్లిన సిద్ధాంతాలు వీడి జనజీవన స్రవంతిలో కలిపోవాలని మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ పేరిట చర్లలో వాల్ పోస్టర్లు సోమవారం రాత్రి వెలిసాయి. సిద్ధాంతాల కోసం అడవి పాలైన అన్నల్లారా, అక్కల్లారా! మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యునికి ఆశాకిరణం ఎన్నడైంది ప్రశ్నించారు మీకు ఎదురైన సవాళ్లు, తద్వారా వచ్చే పరిణామాలు విశ్లేషిస్తే మీకు ఆత్మ సంతృప్తిని మిగిల్చింది ఏమిటని ఆత్మసంతృప్తి లేని ఆత్మగౌరవంతో ముందుకు పోతున్న మీ 40 ఏండ్లనాటి ఉద్యమ బాట ప్రజాదరణ లేక మోడువారిన బీడు భూమిలాగా అయ్యింది. మావోయిస్టు అగ్ర నాయకుల్లారా ఇకనైనా మీ కాలం చెల్లిన సిద్ధాంతాన్ని వీడి కాలానుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో పాత్రులు కావాలని అడవిని వీడి ప్రజల్లోకి రండి



ప్రజాస్వామ్య గొంతుక కండి ఆయుధాలు మనకొద్దు ప్రజామోద మార్గమే మనకు ముద్దు అనిఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలోకి కలవాలని మీ మేధస్సును ప్రజల అభివృద్ధికి ఉపయోగించాలని చర్ల బస్టాండ్ సెంటర్ జూనియర్ కళాశాల రోడ్ ప్రాంతాలలో మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ తెలంగాణ పేరిట వెలసిన వాల్ పోస్టర్లు కరపత్రాలలో పేర్కొనిఉంది.

# కాలేజీ సెంటర్ అడ్డా ఆటో వర్కర్లకు న్యాయం చేయండి

**-ఐటీడీఏ పీవో రాహుల్‌ని కోరిన ఆటో కార్మికులు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వద్ద గల అడ్డా నుండి కూనవరం, చింతూరు ప్రాంతాలకు ఆటో సర్వీసులు ప్రతిరోజు నిర్వహించుకుంటూ సుమారు 200 కుటుంబాలను పోషించుకుంటున్నామని, కొంతమంది వ్యక్తులు అడ్డాను ఆక్రమించి అక్రమ కట్టడం నిర్మించడం ద్వారా ఆటోలకు అడ్డా లేకుండా చేస్తున్నారని సోమవారం ఆటో కార్మికులు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రతిరోజు కాలేజీ గ్రౌండ్ వద్ద గల అడ్డా నుండి కూనవరం, చింతూరు, వి.ఆర్.పురం ప్రాంతాలకు 200 పైగా ఆటోలు ప్రయాణికులను తీసుకుని వెళ్లి వస్తుంటాయని ప్రస్తుతం ఆ అడ్డాపై కన్నేసిన



కొంతమంది స్థానిక అధికారులను లోబర్చుకొని తమకు అడ్డా లేకుండా చేసి తమ కుటుంబాలను రోడ్డును పడటానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు వాపోయారు.గతంలో ఐటీడీఏ పీవోగా పనిచేసిన నటరాజ్ గుల్జార్ చింతూరు, కూనవరం ప్రాంతాలకు వెళ్లే ఆటోల కోసం అధికారులతో మాట్లాడి ఆటో అడ్డాకు స్థలం కేటాయించాలని తెలిపారు. ఇటీవల గ్రామపంచాయతీ అధికారులు సులభ కాంప్లెక్స్ నిర్మించగా దాని ప్రక్కన ఉన్న ఆటో అడ్డా స్థలంలో కొంతమంది రేకులు షెడ్యూల్ వేసుకొని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని కావున గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అయిన మీరు కలుగజేసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ ఆటోల మీద జీవించే కుటుంబాలలో అధిక శాతం గిరిజన కుటుంబాలని తెలిపారు. దీనికి స్పందించిన పిఓ మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జేఏసీ నాయకులు మర్మం శంకర్, రాయల శ్రీను, తుమ్మారపు కోటేశ్వరరావు, గొల్ల నరేష్, యాదగిరి రవీందర్, మహేష్, సతీష్‌తో పాటు గిరిజన సంఘాల నాయకులు పూనెం వీరభద్రం, పూనెం కృష్ణ , సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన స్కూల్ ఫీజులు వెంటనే తగ్గించాలి

**-ఐటిసి యాజమాన్యానికి ఐఎన్‌టియుసి మిత్రపక్షాల డిమాండ్**

**సారపాక ,జూలై 15, ప్రభాతవార్త:**
భద్రాచలం పబ్లిక్ స్కూల్ నందు పెంచిన స్కూల్ ఫీజులు తగ్గించాలని కోరుతూ ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఐ టి సి పి ఎస్ పి డి ప్రధాన గేటు గేట్ మీటింగ్ లో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనే రామారావు. యారం పిచ్చి రెడ్డి లు మాట్లాడుతూ వెల్ఫేర్ లో భాగమైనటువంటి స్కూల్ ని కూడా ఇప్పుడు ఉన్నటువంటి గుర్తింపు సంఘం యాజమాన్యం కలిసి కార్పొరేట్ విద్యాసంస్థగా



మార్చారని గతంలో ఎన్నడూ లేని విధంగా హద్దు అదుపు లేకుండా స్కూల్ ఫీజులు పెంచుతూ కార్మికుల్ని ఆర్థికంగా నష్టపరుస్తున్నారు అని అన్నారు. అదేవిధంగా పిపి1 పిల్లలకు రెడ్డిపాలెం, బూర్గంపాడు, బంజర మీదుగా స్కూల్ బస్సు నడపాలి. బిపి స్కూల్లో టెన్త్ క్లాస్ వరకు చదివిన పిల్లలకు ఇదే కాలేజీలో జాయిన్ అయితే అడ్మిషన్ ఫీజు తీసుకొనరాదు అని.ఆధనంగా ఇంకొక స్కూల్ బస్సును ఏర్పాటు చేయాలన్నారు.13వ ఎల్ టి ఏ రాసుకొని ఇప్పటికీ పరిష్కారం కానీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని యాజమాన్యానికి అందజేశారు. అదేవిధంగా బదిలీ కార్మికుని సర్వీస్ ని కూడా గ్రాట్యూటీ గా లెక్కించేయవలసిందిగా యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇటీవల రిటైర్ అయిన కార్మికునికి ఇంత వరకు గ్రాడ్యూటీ లెక్కించలేదని త్వరగా లెక్కించి చెల్లించాలన్నారు. దినదిన భవిష్యత్తులో కూడా పండల మంది కార్మికులకు మేలు జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల నాయకులు కార్యకర్తలు కార్మికులు. బదిలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంఎల్‌ఏ డా. తెల్లం వెంకట్రావు**

**చర్ల,జులై15,( ప్రభాతవార్త) :**




తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టంతో జలకళ సంతరించుకుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవ్వడంతో ప్రాజెక్ట్ చెందిన కుడి ఎడమ కాలువల ద్వారా పంటపొలాలకు సాగునీటి ఎంఎల్ ఏ డా.తెల్లం వెంకట్రావు శనివారం విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆయకట్టు రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రాజెక్ట్ ద్వారా చర్ల దుమ్ముగూడెం మండలాల్లో అధికారికంగా 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు.రైతులు కాలువల ద్వారా వచ్చే నీటిని వృధాకాకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు రైతులు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



# తాటి రత్నకుమారి దశదిన కార్యక్రమంలో సారపాక నాయకులు

**సారపాక, ప్రభాతవార్త :**



మాజీ ట్రైకార్ ఛైర్మన్ తాటి వెంకటేశ్వర్లు సతీమణి తాటి రత్నకుమారి 10వ వర్ధంతి కార్యక్రమం సోమ వారం దమ్మపేట లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బూర్గంపాడు మండలం సారపాక నాయకులు పాల్గొని రత్న కుమారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఐటీసీ పీఎస్పీడీ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గోనె దారూగ తాటి వెంకటేశ్వర్లు ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని రత్న కుమారి సారపాకలో నివాసమున్న సమయంలో స్థానికులతో ఆమెకున్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేసుకున్నారు. అందరితో కలివిడిగా ఉండే రత్న కుమారి తమల్ని విడిచి పది సంవత్సరాలు గడిచాయంటే నమ్మశక్యంగా లేదని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ యంపీటీసీ సభ్యులు బాలి శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు కోటా నాగిరెడ్డి, మున్నూరు కాపు సంఘం మండల ప్రధాన కార్యదర్శి బత్తిన నాగప్రసాద్, అస్గర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ కార్డు సవరణ క్యాంపుకు మంచి స్పందన

**-భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఆధార్ కార్డు సవరణ క్యాంపుకు ప్రజల నుండి మంచి స్పందన లభించిందని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. సోమవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించు ఆధార్ క్యాంపును ఆర్డీవో దామోదర్ రావు ప్రారంభించారు. ఆధార్ వివరాల నవీకరణ, చిన్నపిల్లల బయోమెట్రిక్ నమోదు, చిరునామా మార్పులు, మొబైల్ నెంబర్ అనుసంధానం వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉంచడంతో ప్రజలు ఆధార్ క్యాంప్ కు విచ్చేసి వారి యొక్క ఆధార్ కార్డు లోని తప్పులను సవరించుకున్నారని అన్నారు. దాదాపు 600 మందికి పైగా ప్రజలు హాజరయ్యారని 300 మందికి పైగా ఆధార్ కార్డుల సవరణ రిజిస్ట్రేషన్లు నమోదు చేయించు కున్నారని ఆయన అన్నారు. చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు మండలాల నుండి ప్రజలు తరలిరావడంతో వారికి అనుగుణంగా ఏడు ఆధార్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీటి సౌకర్యం మరియు మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేసి వచ్చిన ప్రజలందరికీ ఆధార్ కార్డు లోని సవరణలను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిటి డానియల్ వెంకటేశ్వరరావు, చర్ల డిటి రాజు, నాలుగు మండలాల ఆర్ఐలు మరియు సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్‌మల్లన్న ఇంటిపై, ఛానల్‌పై జరిగిన దాడి పట్ల ఖండన

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
తీన్మార్ మల్లన్న ఇంటిపైన మరియు ఆయన న్యూస్ ఛానల్‌పైన జరిగినటువంటి దాడిని బీసీ ఐక్యవేదిక భద్రాచలం డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ కమిటీ సభ్యులు సోమవారం పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి వారి కమిటీ హాల్ నందు జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. బొలిశెట్టి రంగారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ ... తీన్మార్ మల్లన్న తెలంగాణ సామెత చెప్పిన, దాన్ని తప్పుడు అర్థం తీసుకొని కల్వకుంట్ల కవిత తన ముఠాతో వెళ్లి దాడి చేయటం చాలా హేయమైనటువంటి చర్యఅని, ప్రజాస్వామ్యంలో ఇది ఏ మాత్రం సమంజసం కాదని వెల్లడించారు. బీసీ నినాదం అధికంగా వెళుతుందనే దురుద్దేశంతో ఏ విధంగా అయినా గాని బీసీలను భయభ్రాంతులను చేయాలని ప్రయత్నిస్తే అది మీ అమాయకత్వం పని అవుతుందని తెలిపారు. మీరు అధికారంలో వున్నప్పుడు బీసీ లకు తీవ్రంగా అన్యాయం జరిగిందని, 33./. రిజర్వేషన్‌ను 18శాతం చేశారని, ఇప్పుడు మీరు రాష్ట్రం లో అధికారం పోయేసరికి బీసీలు గుర్తుకొచ్చారా అని ప్రశ్నించారు. కావున భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడినట్లయితే బీసీలు చేసేటువంటి తిరుగుబాటు చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. కావున ప్రజాస్వామ్యంలో ఉన్నవాళ్లు ప్రజాస్వామ్య విధంగానే నడుచుకోవాలని హితవు పలికారు.



# కనీసం వేతన చట్టాన్ని అమలు చేయాలి...

కొత్తగూడెం టౌన్, జూలై 14 – ప్రభాతవార్త:

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థలో కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం ఐఎఫ్టియు రైటర్ బస్తి కార్యాలయంలో జరిగిన కొత్తగూడెం ఏరియా కమిటీ ముఖ్యుల సమావేశం ఏరియా అధ్యక్షుడు మోత్కూరి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ దేశానికి స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు అవుతున్న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం చట్టాలు అమలు చేయడం లేదని విరుద్ధంగా వ్యవహరిస్తున్న పరిస్థితిని కనులారా చూస్తున్నామని వారు అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని వారన్నారు. ఎన్నికలకు



ముందు పాలకులు కార్మికుల ను అడ్డుపెట్టుకొని అనేక హామీలు ఇచ్చారని వారి ఓట్ల కోసం మాత్రమే మేనిఫెస్టోలో వీరి డిమాండ్స్ ని పెట్టి అధికారంలోకి వచ్చాక కనీసం వారి గురించి చర్చించకపోవడం బాధాకరమని అనార్నరు. ఇప్పటికైనా పాలకులు కార్మికుల పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి రావు శరత్ కరుణ నాగలక్ష్మి, అవినాష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయండి

కొత్తగూడెం టౌన్, జూలై 14 – ప్రభాతవార్త:

సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం.), అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ నాయకులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు,టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు కోరారు. చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడ పత్రికలను సోమవారం కొత్తగూడెం రైటర్ బస్తిలో కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ నెల 16 న ఇల్లందులో చంద్రశేఖర్, ఎల్లన్న,యాదగిరి లస్మారక స్థూపావిష్కరణ, ప్రదర్శన, వర్ధంతి సభ ను



నిర్వహించడం జరుగుతుందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఏర్పాటు తర్వాత దేశవ్యాప్త ప్రచార ఉద్యమం లో పాల్గొన్నాడని, ఢిల్లీని చుట్టుముట్టిన రైతాంగ ఉద్యమం లో నెలల తరబడి పాల్గొని చురుకైన పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ డివిజన్ నాయకులు మేడుదుల రాజశేఖర్ కార్మికులు రామక్రిష్ణ,పోశం,జవహర్ లాల్,సంధ్య,రాము,భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పై హత్యా ప్రయత్నం దుర్మార్గం

కొత్తగూడెం టౌన్, జూలై 14 – ప్రభాతవార్త:



తరతరాలుగా అన్ని రంగాలలో అన్యాయానికి గురవుతున్న బీసీల గురించి బడుగు బలహీన వర్గాల గురించి గొంతేత్తుతున్న తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి చేసి మల్లన్నను హత్య చేయడం ద్వారా భవిష్యత్తులో బీసీల గురించి మాట్లాడే వాళ్లు ఎవరైనా ఇదే గతే మీకు పడుతుందనే హెచ్చరిక చేయడానికి చేసిన అగ్రకుల అహంకార కుట్రనే నిన్న మల్లన్న పై జరిగిన దుర్మార్గని భారత రాజ్యాంగ రక్షణ వేదిక కన్వీనర్ మల్లెల రామనాథం ఖండించారు. అధికారంలో ఉన్న పది సంవత్సరాలు బీసీల గురించి ఏమి చేయకుండా , స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్ శాతాన్ని 33 నుంచి 23 కి తగ్గించిన అగ్రకుల పార్టీ నాయకురాలు అయినా కలవకుంట్ల కవిత ఇవాళ బీసీల గురించి మాట్లాడటం ఒక డ్రామా అని, బీసీల గురించి మాట్లాడే అర్హత ఆమెకు లేదు అనే కోణంలో మీకు మాకు కంచం పొత్తు లేదు మంచం పొత్తు లేదు అనేటువంటి తెలంగాణ సామెతని ఉదాహరించడమే పెద్ద నేరంగా ఘోరంగా గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్న సామెత లాగా కవిత తన అగ్రకుల అహంకారాన్ని ప్రదర్శించడం అత్యంత దుర్మార్గం . అసలు రాజకీయాలలో సంస్కారం లేని భాషకు శ్రీకారం చుట్టిందే తమ కుటుంబ సభ్యులు అనే విషయాన్ని కవిత మరిచిపోవడం శోచనీయం . కాబట్టి సమాజం మొత్తం కూడా జరిగిన పరిస్థితిని అర్థం చేసుకొని బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వాములను చేయటానికి కలిసి రావాలని బీసీలు తమ వర్గాల పట్ల జరుగుతున్న దుర్మార్గాలను ఐక్యంగా ఎదుర్కోవటానికి సిద్ధం కావాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఒకవేళ మల్లన్న ఏదన్న తప్పు మాట్లాడి ఉంటే దానికి సమాధానంగా చెప్పడానికి మీడియా ఉంది .పోలీసులు ఉన్నారు. న్యాయస్థానాలు ఉన్నాయి . ఇవన్నీ వదిలేసి రాజ్యాంగాన్ని గంగలో కలిపి తమ ఆధిపత్యానికి ప్రమాదంగా బీసీలు తయారవుతున్నారన్న బాధతో దుర్మార్గంగా ఆఫీస్ పై దాడి చేసి హత్యా ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యంలో అత్యంత దుర్మార్గం . దీనిని సభ్య సమాజం ఖండించవలసిందిగా కోరుతున్నాము.

# కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు పంపిణీ

కొత్తగూడెం టౌన్, జూలై 14 – ప్రభాతవార్త:

సింగరేణిలో పనిచేస్తున్న ఫారెస్ట్ విభాగం పరిధిలోని గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి మేరకు సీఎంపీఎఫ్ పాస్ పుస్తకాలను అప్డేట్ చేసి, పంపిణీ చేసేందుకు కృషిచేసిన సీఎంపిఎఫ్ అధికారులకు,ఫారెస్ట్ విభాగం అధికారులకు ఏఐటీయూసీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.సోమవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లోని చిల్డ్రన్ పార్క్ వద్ద ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాపర్ ల సమక్షంలో గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు అప్డేట్ కాకుండా పెండింగ్ లో ఉన్న సమస్యపై



ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు దాపాలుగా సీఎంపిఎఫ్ కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళనల చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే సీఎం పిఎఫ్ అధికారులు మరియు సింగరేణి ఫారెస్ట్ అధికారులు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలను అప్డేట్ చేసినట్లుగా తెలిపారు. భవిష్యత్తులో ఆన్లైన్ ద్వారా సీఎంపిఎఫ్ సమాచారం పూర్తిస్థాయిలో అందరికీ అందుబాటులో ఉండేటట్లు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సూపర్వైజర్ రాము, నాయకులు శివ,ప్రమీల, స్వరూప, లక్ష్మి,భాగ్య,కిరణ్, పార్వతి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు పండగ

రుద్రంపూర్, జూలై 14 – ప్రభాతవార్త:

కొత్తగూడెం 3ఇంక్లైన్ బంగ్లో ఏరియాలోని 3 ఇంక్లైన్ క్లబ్‌లో సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఆషాడ మాస గోరింటాకు పండగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ... సేవా మహిళలు, లేడీస్ క్లబ్ మహిళాలందరూ గోరింటాకు పండగ కార్యక్రమం నిర్వహించడం అభినందించదగిన విషయమని, ఆషాడ మాసంలో గోరింటాకును మహిళలందరూ పెట్టుకోవడం మన సంప్రదాయమని, మహిళల సౌభాగ్యానికి, ఆరోగ్యానికి గోరింటాకు మంచిదని భావిస్తారని, అలాగే శరీరంలోని వేడిని తగ్గించడంలోను గోరింటాకు ఎంతగానో తోడ్పడుతుందని, గోరింటాకు పెట్టుకోవడం అలంకారప్రాయమే కాకుండా వారి నమ్మకాలను, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆషాడంలో ఈ కార్యక్రమమును జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సేవా అధ్యక్షురాలు జి.మధురవాణితో పాటు ఇల్లందు సేవా అధ్యక్షురాలు వి.రమ, పద్మజా కోటిరెడ్డి, కొత్తగూడెం సేవా సెక్రటరీ వై.అనిత, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత మురళి, లేడీస్ క్లబ్



సభ్యులు, ఇల్లందు సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# తేనెటీగల పెంపకం పై ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

కొత్తగూడెం టౌన్, జూలై 14 – ప్రభాతవార్త:



సింగరేణి యాజమాన్యం వారు తేనెటీగల పెంపకంపై మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, అగర్తల, వెస్ట్ త్రిపుర వారిచే ఉచిత శిక్షణ అందించి సంబంధిత పరికరాలతో ప్రోత్సహిస్తుందని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు ఓ ప్రకటన ద్వారా కోరినట్లు చెప్పారు. జీకేఓసీ, వీకేఓసీ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల నిర్వాసితులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. (పెనగడప, రామవరం, రుద్రంపూర్, ధన్ బాద్, గరీబ్ పేట్, పెనుబల్లి, రాంపురం, తిప్పనపల్లి, అంబేద్కర్ నగర్, సీతంపేట, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, వనమా నగర్, ప్రశాంతి నగర్ ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి కలిగిన మహిళలు కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్లో ఈనెల 16వ తేదీ లోపు అప్లికేషన్లు అందించాలని పేర్కొన్నారు. అధిక వివరాలకు ఫోన్: 8106811836 చేయాలన్నారు.

# స్వయం ఉపాధి ఋణాల దరఖాస్తుల స్వీకరణ...

కొత్తగూడెం, జూలై 14 – ప్రభాతవార్త:

దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకం ద్వారా దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహక పథకం (ఎకనామికల్ రిహాబిలిటేషన్ స్కీం) క్రింద జిల్లాలోని దివ్యాంగులకు జీవనోపాధి అవకాశాలను కల్పించడం కోసం ఋణాలు అందజేయనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనీనా తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గాను 100 శాతం రాయితీతో 50,000 వేల చొప్పున 27 యూనిట్లు, 80 శాతం రాయితీతో లక్ష రూపాయల (01)



యూనిట్, 60 శాతం రాయితీతో మూడు లక్ష రూపాయల (01) యూనిట్ మంజూరు చేసినారు. కావున అర్హులైన దివ్యాంగులు వెబ్ సైట్‌లో ఈ నెల 14 నుండి 31వ తేదీ లోపు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకొనవలసినదిగా కోరారు. ఇతర వివరాలకు 6301981960, 8331006010 నంబర్లను సంప్రదించగలరు.

# కేటీపీఎస్ ఆవరణలో 8వ దశ నిర్మాణం చేపట్టాలి

## - సీఎండీని కలిసిన సాధన సమితి నాయకులు



**పాల్వంచ టౌన్, జూలై 14 - ప్రభాతవార్త:**

జిల్లాలోని పాల్వంచ కేటీపీఎస్ ఆవరణలో 8వ దశ నిర్మాణం చేపట్టాలని టీజీ జెన్కో సిఎండికి కేటీపీఎస్ 8వ దశ సాధన సమితి నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లో విద్యుత్ సౌదాలో పాల్వంచకు చెందిన కేటీపీఎస్ 8వ దశ సాధన సమితి సమావేశం చైర్మన్ సీతారాం రెడ్డి, కన్వీనర్ మంగీలాల్ సమక్షంలో సీఎండీ హరీష్‌ను కలిసి సమస్యను విన్నవించారు. పాల్వంచ పట్టణంలో ఉన్న కేటీపీఎస్ పాత ప్లాంట్ ప్రాంగణంలో 800 మెగావాట్ల సామర్థంతో కొత్త పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలనే ప్రధాన లక్ష్యంతో కీలక సమావేశం నిర్వహించినట్లు వారు తెలిపారు. పాల్వంచలో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు. ఇందుకు అనువైన భౌగోళిక, సాంకేతిక వసతులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ ప్రతిపాదనపై స్పందించిన హరీష్ , ఈ అంశాన్ని ముఖ్యమంత్రి తో చర్చించి త్వరలో పర్మిషన్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1104 జెన్కో అధ్యక్షుడు కేశ బోయిన కోటేశ్వరరావు, ఎస్టీ అసోసియేషన్ నాయకుడు ప్రవీణ్, ఇంజినీరింగ్ అసోసియేషన్ తరపున నెహ్రూ వెంకట్ నారాయణ రెడ్డి, ఏఐటీసీ సుమన్ వెంకటేశ్వర్లు, హెచ్ 82 యూనియన్ వెంపటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మా బిల్లులు వెంటనే విడుదల చేయండి...

## - హైదరాబాద్‌లో మన ఊరు మనబడి కాంట్రాక్టర్ల ధర్నా

## - పాల్గొన్న పాల్వంచ కాంట్రాక్టర్లు




**పాల్వంచ టౌన్, జూలై 14 - ప్రభాతవార్త:**

ప్రభుత్వం ఆదేశించిన విధంగా సకాలంలో మరమ్మతు పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని, అయినా తమకు రావాల్సిన బిల్లులు ఇవ్వకపోవడంతో తామంతా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమకు న్యాయం చేసి బిల్లులు వెంటనే మంజూరు చేయాలని మన ఊరు మన బడి కాంట్రాక్టర్లు గళమెత్తారు. మన ఊరు మన బడి కింద పనిచేసిన పనులకు బిల్లు ఇవ్వాలని హైదరాబాద్‌లో సోమవారం జరిగిన ధర్నాలో భద్రాద్రి జిల్లా కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. హైదరాబాదులో ఎడ్యుకేషన్ కమిషన్ కార్యాలయం ముందు మన ఊరు మన బడి కింద పనులు చేసిన బిల్లులు రాకపోవడానికి నిరసిస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి అలాగే పాల్వంచ పట్టడానికి చెందిన కాంట్రాక్టర్లు దాసరి నాగేశ్వరావు ముత్యాల ప్రవీణ్ కుమార్ శ్రీనివాస్ రావు తదితరులు ఈ ధర్నా కార్యక్రమానికి హాజరై పాల్గొన్నారు. స్కూల్స్ రిపేర్లు కాంపౌండ్ వాల్ డైనింగ్ హాల్స్ వాటర్ సప్లై టాయిలెట్స్ ఎలక్ట్రికల్ వర్క్స్ రిపైర్స్ ఎస్ఎంసీ కమిటీ టెండర్ల ద్వారా వచ్చిన వర్కుల్ని పూర్తి చేసి స్కూలు అధికారులకు ఇంజనీర్లకి అప్పజెప్పడం జరిగింది. మూడు సంవత్సరాల క్రితం ఈ పనులు చేసిన కాంట్రాక్టర్లు మాత్రం ఇంతవరకు బిల్లు రాలేదు కాంట్రాక్టర్ పిల్లల మాత్రం స్కూలుకు పంపలేక ఫీజులు కట్టలేక బిల్లు రాక వడ్డీలు కట్టలేక భార్యల పుస్తెలు తాకట్టు పెట్టుకొని ఒక రూపాయి వస్తుందని తెచ్చి వర్కులు చేస్తే పూర్తిచేసే మూడు ఇంతవరకు బిల్లులు ఇవ్వడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమంను నిర్వహించిన ఇంపాక్ట్ ఫౌండేషన్

## - చిన్ననాటి నుండే విధ్యార్థులు మంచి స్వభావాలు అలవర్చుకోవాలి: ఎంఈఓ ఆనంద్ కుమార్

## - ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరావు, ట్రైనర్లుకు అభినందనలు



**అన్నపురెడ్డిపల్లి, జూలై 14(ప్రభాతవార్త):**



అన్నపురెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్లు వ్యక్తిత్వ వికాస కార్యక్రమంను సోమవారం నిర్వహించారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్లు(ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల తొలి అడుగు ఫౌండేషన్ సంస్థ వారు) నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో విద్యార్థుల లక్ష్యనిర్దేశం,ప్రేరణ,సాధనకు తగు కార్యాచరణ ప్రణాళికలు రూపకల్పన,తగు సమయ నిర్వహణ,ఆరోగ్యం,పరిశుభ్రత,పలు అంశాలపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు.ఎంఈఓ ఉండేటి ఆనంద కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్య పరిశుభ్రత అలవాట్లను నేర్చుకొని పాటించాలని.చిన్ననాటి నుండే విధ్యార్థులు మంచి స్వభావాలు అలవర్చుకోవాలన్నారు. వ్యక్తిగత వృద్ధిని పెంపోందించు కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరావు,ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్లు జి నాగమణి,ఎం సౌజన్య,ఎం లావణ్య,కె గోపాలకృష్ణ,టి శేఖర్ లను ప్రత్యేకంగా అభినందించారు.వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ డి శారద, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు జి శంకర్, ఉపాధ్యాయులు మహదేవన్, శాంతకుమారి, సుశీల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు విద్యుత్ శాఖ పరిహారం

## - ఐదు లక్షలు ఎనభై వేలు నగదు చెక్కులు పంపిణీ

**అన్నపురెడ్డిపల్లి, జూలై 14(ప్రభాతవార్త):**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్(టిజిఎన్పిడిసిఎల్)సంస్థ మంజూరు చేసిన నష్టపరిహార చెక్కులను సంబంధిత బాధితులకు అసిస్టెంట్ ఇంజనీర్ సాయితరుణ్ సోమవారం ఇచ్చారు.మండలంలోని టిజిఎన్పిడిసిఎల్ పెంట్లం సబ్ స్టేషన్ పరిధిలోని రాజాపురం గ్రామంలో విద్యుత్ ఘాతుకానికి గురై మరణించిన చింతల వెంకటేశ్వర్లు.కుటుబంకు పరిహారంగా వెంకటేశ్వర్లు తల్లి చింతల శోవమ్మ కు ఐదు లక్షలు నగదు చెక్కును ముట్టజేప్పారు.అన్నపురెడ్డిపల్లి,పెంట్లం గ్రామాల్లో విద్యుత్ షాక్ గురై మృత్యువాత పడ్డిన గేదెలు కు నష్టపరిహారంగా పాడి రైతులు చిన్నం నాగేశ్వరరావుకు నాలభై వేలు రూపాయలు, రింగు చిట్టెయ్యకు నాలభై వేలు నగదు చెక్కులను ఏఈ కార్యాలయంలో అందజేశారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు గృహ వినియోగదారులు ఎర్త్ కనెక్షన్లు పెట్టించాలని.రైతులు అశ్రద్ధ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని ఏఈ సాయి తరుణ్ కోరారు.








# ధాతృత్వాన్ని చాటుకున్న చలువాది మిత్రబృందం

**పాల్వంచ టౌన్, జూలై 14 - ప్రభాతవార్త:**



కష్టాల్లో ఉన్న వారిని... ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు రావడమే కాదు వారిని వెన్నుదన్నుగా నిలుస్తూ మీకు అండగా మేమున్నామంటూ ఆర్థిక భరోసాను కల్పిస్తూ అందరితో శభాష్ అనిపించుకుంటున్న చలువాది మిత్రబృందం. పట్టణ ప్రముఖులు వారి సేవా దృక్పదాన్ని కొనియాడుతున్నారు. పాల్వంచ మార్కెట్లో కూరగాయలు అమ్ముతున్న పుల్లయ్య, పార్వతమ్మల మనుడవు శివ (17) అనే బాలుడువి రెండు కిడ్నీస్ చెడిపోయి ఆరోగ్యపరంగా వైద్య పరంగా చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో ఉన్నారు, మెడిసిన్ డబ్బులు కోసం వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ దగ్గరికి వచ్చి సహాయం అడిగారు వెంటనే చలవాది ప్రకాష్ స్పందించారు. తన మిత్రబృందం సహకారంతో 17,500 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ... ఎదుటివారు ఆపదలలో ఉన్నప్పుడు ఎంత కొంచెం సహాయం చేసినా వారికి అది చాలా మెలు చేస్తుంది మన దగ్గరికి వచ్చిన వాళ్ళకి లేదనకుండా మాకు చేతనైనంత సహాయం ఎప్పుడూ కూడా చేస్తూనే ఉన్నాము, ఇక ముందు కూడా చేస్తాము అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నది చలవాది ప్రకాష్ రాజ్యలక్ష్మి, పెనుగొండ కార్తీక్, నాళ్ళ రామ్మూర్తి, కొండ్లె శ్రీనివాస్, నరిగే బ్రదర్స్, వసుంధర జ్యువెలరీ, మాలే రాజేష్, నారాయణ సేవా సమితి, కొత్తగుండ్ల కుటుంబరావు, జూలూరి మణి, రవీందర్ రెడ్డి, రాయపూడి భాస్కరరావు, షేగు జనార్ధన్, వేణు, సత్యనారాయణ, ఆరెంజ్ సూపర్ మార్కెట్, పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

**పాల్వంచ టౌన్, జూలై 14 - ప్రభాతవార్త:**



బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సింధుతపస్వీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించినటువంటి మహిళా నాయకురాలు ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మీద అనుచిత వ్యాఖ్యల్ని వెనక్కు తీసుకొని వెంటనే క్షమాపణలు తెలియజేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా నాయకురాలు అంతర్జాతీయ క్రీడాకారిణి సింధు తపస్వి డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా కృషి చేసినటువంటి కల్వకుంట్ల కవిత మీద ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం ఒక మహిళ నేతగా రాష్ట్రంలో ఒక ఎమ్మెల్సీగా ఉన్నటువంటి కల్వకుంట్ల కవిత మీద ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సామాన్య మహిళల మీద ఇంకా ఎలాంటి వ్యాఖ్యలు చేస్తాడని మేము అడుగుతున్నామని, బీసీల కోసం గత రెండు సంవత్సరాలుగా కవితక్క రాష్ట్రవ్యాప్తంగా బీసీ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బీసీల కోసం బీసీల తరఫున బీసీ గొంతుకై నిలబడిన కవితక్క ఇలా అవమానించడం సబబు కాదని అన్నారు.

# సుబుద్ధి లేని లోటు పార్టీకి తీరని లోటు...

## - నివాళులర్పించిన తమ్మినేని, పోతినేని...

**చింతకాని ప్రభాతవార్త జూలై 14 :**

ఆదర్శ కమ్యూనిస్టుగా పేరొందిన అమర్ల పూడి సుబుద్ధి మరణం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కొనియాడారు మండల పరిధిలోని వందనం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు అమర్లపూడి సుబుద్ధి (100)సోమవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ,రైతు సంఘం జిల్లా



అధ్యక్షులు మాదినేని రమేష్ మధిర డివిజన్ కార్యదర్శి మడు పల్లి గోపాలరావు ఆ పార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము పలువురు పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.




# భట్టికి వినతిపత్రం అందజేసిన రిటైర్డ్ ఉపాధ్యాయులు...

**చింతకాని ప్రభాతవార్త జూలై 14 :**

చింతకాని మండల కేంద్రానికి పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసినటువంటి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు జిల్లాకు చెందిన 50 మంది రిటైర్డ్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘ పెన్షనర్లు వినతి పత్రం అందజేశారు... తమకు గత 15 నెలలగా రిటైర్మెంట్ అయినప్పటికీ వెంటనే రావలసినటువంటి బెనిఫిట్స్ కమిటేషన్ ,గ్రాటివిటీ, జీపిఎఫ్, గ్రూప్ ఇన్సూరెన్స్, ఈ ఎల్ ఎన్ క్యాష్మెంట్ బెనిఫిట్స్ ఇంతవరకు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ వినతి పత్రం పేర్కొన్నారు ఈ



కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు పుల్లయ్య, రాయల రవికుమార్, వీరభద్రం, అంబటి శాంతయ్య, కంచుమర్తి పుల్లయ్య, వీరవనేని శ్రీనివాసరావు, చింతమనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నగదును సద్వినియోగం చేసుకోవాలి: అంబటి

**చింతకాని ప్రభాతవార్త జూలై 14 :**

సీఎం రిలీఫ్ ఫండ్ నగదును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు సోమవారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలోని ఏడుగురి లబ్ధిదారులకు రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనారోగ్యం బారిన పడిన నిరుపేదలకు డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు తో లబ్ధిదారులకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతున్నదన్నారు. లబ్ధిదారులు చల్లా మాధవి, ఆనం మల్లారెడ్డి, రేఖం నాగమణి, ఆనం లక్ష్మారెడ్డి, కోసూరి నాగరాణి, కిలారి నిర్మల, పద్మావతి లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, మండల నాయకులు బందెల నాగార్జున, పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఒర్సు వీరభద్రం, గ్రామ నాయకులు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, లింగం రాధాకృష్ణ, చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఇనుకుళ్ళ బ్రహ్మారెడ్డి, అలవాల జనార్ధన్ రావు, వాకా వీరారెడ్డి, కొండపురెడ్డి తిరుపతిరెడ్డి, ఇనుకుళ్ళ తిరుపతిరెడ్డి, కిలారి పుల్లారెడ్డి, సామినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి రాజేందర్

**కొత్తగూడెం లీగల్, జూలై 14 – ప్రభాతవార్త:**



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



సోమవారం రామవరం లో ఉన్న ఎస్సి ప్రభుత్వ కళాశాల బాలుర వసతిగృహమును ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను హాస్టల్ పరిసరాలను న్యాయమూర్తి పరిశీలించారు. హాస్టల్ పరిసరాలు, సౌచలయాలు శుభ్రంగా లేకపోవడం వలన న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. హాస్టల్ పరిసరాల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సౌచాలయాలు శుభ్రం గా ఉంచుకోవాలని ఆదేశించారు.

# మట్టి ఇటుకల తయారీని పరిశీలించిన కలెక్టర్

**రుద్రంపూర్, జూలై 14 – ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రుద్రంపూర్ గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రహరీ గోడ నిర్మాణం కోసం మట్టి ఇటుకల తయారీ ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఉపాధి హామీ కూలీలతో




మాట్లాడి ఇటుకల తయారీలో గల ఇబ్బందులను అడిగి తెలుసుకుని, తయారీలో మెళకువలను వారికి స్వయంగా చేసి చూపించడం ద్వారా తెలపడం జరిగింది. కూలీలు ఎక్కువగా ఉన్నందున తయారీ ప్రక్రియ వేగవంతం కావడానికి అదనంగా రెండు ఇటుకల తయారీ మిషన్లను అందజేస్తామని తెలియజేయడం జరిగింది. పర్యావరణానికి హానిజరుగకుండా మట్టి ఇటుకల వలన జరిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుభాషిని, ఎంఈఓ బాలాజీ, మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, పంచాయతీ పంచాయతీ కార్యదర్శి నరేంద్ర ప్రసాద్, ఏపీవో రఘుపతి, ఈసీ నాగరాజు, టీఏ అనిల్, ఎఫ్ఏ కేస్లీ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

## - వ్యవసాయ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు..

## - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు

**బోనకల్, ప్రభాతవార్త:**



వ్యవసాయ కూలీలకు ఎంతో ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ వర్క్ షాపు బట్టు పురుషోత్తం అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. వ్యవసాయ సీజన్ ముగిసిన తర్వాత పనులు లేక కూలీలు ఆంధ్ర ప్రాంతానికి ఉపాధి కోసం వలస పోతున్నారన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయవలసిన పాలకులు నిర్వీర్యం చేయటం పట్ల కూలీల కుటుంబాలు గడవక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు. మధిర డివిజన్ వ్యాప్తంగా ఈనెల 25 నాటికి అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీలను వేయాలని, 28 నాటికి మండల మహాసభలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో గల సీతారామ ప్రాజెను యుద్ధ ప్రాతిపదిక మీద నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. గోదావరి జలాలను పాలేరులో కలపటం వలన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యవసాయానికి తిరుగుండదు అన్నారు. రైతులకు పుష్కలంగా సాగునీరు లభిస్తుందని దీని ఫలితంగా కూలీలకు ఉపాధి దొరుకుతుందన్నారు. అటు రైతులకు ఇటు కూలీలకు ఆర్థికంగా ఉపయోగం జరుగుతుందన్నారు. వ్యవసాయాన్ని కూడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. దీనివలన కూలీలకు మరింత నష్టం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా అవసరమైన చోట కూలి రేట్ల పెంపు కోసం పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో అనేక ప్రాంతాలలో అతి తక్కువగా కూలి రేట్లు ఇస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద విధానాలతో ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు. రైతులకు ఉపయోగపడే చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే చట్టాలను తీసుకువస్తున్నదన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం చట్టాల పరిరక్షణ కోసం పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు, వత్సవాయి జానకి రాములు, వేల్పుల భద్రయ్య, మంద సైదులు, కొమ్మినేని సీతారాములు, ఉప్పర శ్రీను, కొండా నాగేశ్వరరావు, చట్టు వీరబాబు, జివిఆర్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**-35 కోట్లతో సుబ్లేడు గ్రామ అభివృద్ధికి చర్యలు**
**-అర్హులందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**
**-తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

తిరుమలయపాలెం, జూలై 14( ప్రభాత వార్త): పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అజ్మీర తండా గ్రామంలో 2 కోట్ల 50 లక్షలతో అజ్మీర తండా నుండి రాకాసి తండా రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు మరమ్మత్తు పనులకు, హైదర్ సాయి పేట గ్రామంలో హైదర్ సాయి పేట నుండి సీరోలు (ఆకేరు) వరకు ఒక కోటి 65 లక్షలతో, హైదర్ సాయి పేట నుండి చిలక్కోయలపాడు వరకు 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జల్లేపల్లి గ్రామంలో జల్లేపల్లి నుండి దేవుని గుట్ట వరకు 4 కోట్ల 18 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ గ్రామంలో 83 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని, 6 లక్షల రూపాయలతో



త్రాగు నీటి ఏర్పాట్లు చేశామని అన్నారు. గత ఏడాది వరదల కారణంగా కొట్టుకొని పోయిన గోపాలపురం జల్లెపల్లి రోడ్డు బ్రిడ్జిను 33 కోట్ల రూపాయలతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి రావి చెట్టు తండా రోడ్డు 20 కోట్లతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి జల్లెపల్లి రోడ్డు 27కోట్లతో చేసుకుంటున్నామని అన్నారు. పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు మంచి వసతులు కల్పించాలని సుబ్లెడ్ గ్రామంలో 2 కోట్ల 70 లక్షలతో నిర్మించనున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణ పనులకు, సుబ్లెడ్ గ్రామంలో ఒక కోటి 30 లక్షలతో నిర్మించనున్న పాలేరుమరిపెడ రోడ్డు లోనీ సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. సుబ్లెడ్ గ్రామంలో కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డు 16 కోట్లతో మంజూరు చేశామని, త్వరలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సుబ్లెడ్ గ్రామంలో దాదాపు 35 కోట్ల రూపాయలతో గ్రామ అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ హరీష్ కుమార్, విద్యా శాఖ ఇ ఇ విన్సెన్ట్, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# బంకు నిర్మాణం ఆగదు.. బస్టాండ్ ను అభివృద్ధి చేస్తా

**-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**
**-మంత్రి తుమ్మల, జలగం ప్రసాద్ వల్ల కళ్యాణ మండపం, బస్టాండ్ వచ్చాయి**
**-మీకు నమస్కారం మీ వల్ల బస్టాండ్ పోకుండా ఉంటే చాలు**
**- గ్రామస్తుల ఆవేదన**

దమ్మపేట రూరల్, జూలై 14 ప్రభాతవార్త : దమ్మపేట బస్టాండ్ నిర్మించి 30 సంవత్సరాలు దాటిన ఏనాడు అభివృద్ధికి నోచుకోలేదని తాను వచ్చిన తర్వాతే దమ్మపేట బస్టాండ్ కు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేశానని అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. సోమవారం బస్టాండ్ ప్రాంగణంలో నిర్మిస్తున్న బంకు నిర్మాణానికి వ్యతిరేకంగా గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా 15 రోజులుగా నిరాహార దీక్షలకు మద్దతు తెలుపుతున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం బంకు నిర్మాణాన్ని పరిశీలించారు. తాను ఢిల్లీ టూర్ లో ఉండటం వలన బస్టాండ్ ను సందర్శించటం ఆలస్యమైందని తెలిపారు. ప్రజాభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకుంటానని తెలుపుతూ అక్కడకు విచ్చేసిన గ్రామ ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. బంకు నిర్మాణం జరుగుతుందని అలాగే బస్టాండ్ అభివృద్ధి చెందుతుందని దమ్మపేటకు బస్సు సర్వీసులను తెప్పిస్తానని తెలిపారు. బంకు నిర్మాణం ఆగదని ప్రత్యామ్నాయ మార్గం చూపి బస్టాండ్ ను ఏడాదిన్నరలో రోల్ మోడల్ బస్టాండ్ గా అభివృద్ధి పరుస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు బంకు నిర్మాణం ఆపాల్సిందేనని బంకు నిర్మాణం జరిగితే బస్టాండు





కనుమరుగయ్యే ప్రమాదం ఉందని దీనికి మేము ఒప్పుకోమని ఖరాఖండీగా తేల్చి చెప్పారు. బస్టాండ్ కు ఆదాయ వనరులు కావాలంటే షాపులు నిర్మించి ఆదాయం సమకూర్చుకోవచ్చని ఒక బంకు కోసం 30 కుటుంబాలను రోడ్డుపాలు చేయటం ఏమిటని ప్రశ్నించారు. ఎదురుగా గిరిజన బంకు కూడా ప్రభుత్వ ఆస్తి కదా దానిని పరిగణలోకి ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలో పనిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు, జలగం ప్రసాద్ రావు వల్ల దమ్మపేటకు కళ్యాణమండపం, మండల కార్యాలయాలు, బస్టాండ్ వచ్చాయని మీకు నమస్కారం మీ వల్ల బస్టాండ్ కనుమరుగవకుండా ఉంటే చాలన్నారు. ప్రభుత్వంలో ఉండి బస్టాండ్ లో బంకు నిర్మాణాన్ని అడ్డుకోవడంతో ప్రభుత్వం నుంచి తనమీద చాలా వత్తిడి ఉందని ఎమ్మెల్యే ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే అభిప్రాయంతో ఏకీభవించని గ్రామస్తులు మీరు బస్టాండ్ కాపాడితే కాపాడండి లేదా మా సాయశక్తుల బస్టాండ్ కాపాడుకోవడానికి పోరాడుతామని ఆ తర్వాత దేవుడి దయ అని గ్రామస్తులు స్పష్టం చేశారు.

**-ప్రతిపక్షం ఉన్నట్టా లేనట్టా....**

గ్రామ ప్రజలు బస్టాండ్ కాపాడుకోవడానికి అన్ని రకాలుగా పోరాడుతుంటే ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం ఎక్కడ దాక్కుందని వీరు శుభకార్యాలకు, పరామర్శలు తప్ప ప్రజల అవసరాలు ప్రతిపక్షనికి పట్టదా అని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు.

**-రాజీనామాలు తప్పవు..**

.ప్రజాభిస్టానికి వ్యతిరేకంగా దమ్మపేట బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంకు నిర్మిస్తే అధికార పార్టీకి రాజీనామా చేసి ప్రజల పక్షాన పోరాడుతామని పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రభాత వార్తకు తెలిపారు.

# మల్బరీ సాగును పరిశీలించిన కలెక్టర్

కొత్తగూడెం, జూలై 14 – ప్రభాతవార్త: జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో పాల్వంచ మండలం శ్రీనివాసనగర్ గ్రామానికి చెందిన మహిళా రైతు కటామనేని విజయలక్ష్మి సాగు చేస్తున్న మల్బరీ సాగును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం పరిశీలించారు. మల్బరీ సాగులో చేపట్టిన రైతులకు పట్టు పురుగులు పెంచేందుకు పట్టు పురుగుల గది నిర్మాణం కోసం పూర్తి అవగాహన మల్బరీ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, లాభాలు, ప్రభుత్వ రాయితీలను వివరించారు. మల్బరీ మొక్కలు నాటడం కోసం జనరల్ రైతులకు రూ.60 వేలు, ఎస్సీలకు రూ.78 వేలు, ఎస్టీలకు రూ.78 వేలు రాయితీ ఉంటుందని, బిందు సేద్యం కోసం జనరల్ రైతులకు రూ.50 వేలు, ఎస్సీ,ఎస్టీలకు రూ.65 వేలు, పట్టు పురుగుల రేరింగ్ షెడ్ నిర్మాణం కోసం జనరల్ రైతులకు రూ.2.25 లక్షలు, చుట్టు పక్కల రైతులకు వివరించడం జరిగింది. అనంతరం ఎస్సీ,ఎస్టీ రైతులకు రూ.2,92,500 చొప్పున ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి జిల్లాల ఉప సంచాలకులు ముత్యాలు, జిల్లా ఉద్యాన అధికారి కిషోర్, సహాయ పట్టు పరిశ్రమ శాఖాధికారి రామయ్య, రైతులు పాల్గొన్నారు.



# గేద, ఆవు పాల కంటే మేక పాలు శ్రేష్టం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

కొత్తగూడెం, జూలై 14 – ప్రభాతవార్త: గేద, ఆవు పాల కంటే మేకపాలు ఎంతో శ్రేష్టమైనవి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ఫుడ్ కోర్ట్ నందు మహిళా శక్తి క్యాంటీన్ లో మేకపాల విక్రయ స్టాల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మహిళా శక్తి క్యాంటీన్ సభ్యులతో ముచ్చటించి మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా వారు విక్రయిస్తున్న ఆహార పదార్థాల వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం వారు ఇచ్చిన మేకపాలను త్రాగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల కు వెళ్లే విద్యార్థులకు తప్పనిసరిగా మేకపాలు త్రాగించాలని ఇవి ఎంతో శ్రేష్టమైనవి మరియు స్వచ్ఛమైనవి అని అన్నారు. జిల్లావ్యాప్తంగా రెండు లక్షల మేకలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం మార్కెట్లో గేద, ఆవు పాలు లీటర్ 80 రూపాయల వరకు ధర ఉన్నదని అదే ధరకు మేకపాలు కూడా విక్రయించవచ్చని ఇవి ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు. జిల్లాలోని రైతులు ముందడుగు వేసి లీటర్ నుండి ప్రారంభించినప్పటికీ రైతులకు 3000 నుంచి 4000 రూపాయలు అదనపు ఆదాయం కూడా లభిస్తుంది అన్నారు. ఈ మేకపాలను విక్రయించడం ప్రారంభించడం ద్వారా జిల్లాలో సంవత్సరానికి 50 కోట్ల వ్యాపారానికి అవకాశం ఉందన్నారు. జిల్లాలో మేకల పెంపకానికి పశు గ్రాసానికి అనువైనది అన్నారు. నగరాల్లో మేకపాలతో పన్నీరు, చీజ్ వంటివి తయారుచేసి ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని మన ప్రాంతంలో కూడా వీటిని వినియోగించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని రైతులు ఈ దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు, డాక్టర్లు ఆనందరావు, బాలకృష్ణ, రామకృష్ణ మరియు సంతోష్, గోపాలమిత్ర సత్యనారాయణ, మహిళా శక్తి క్యాంటీన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మరిన్ని మెరుగైన వైద్యసేవలందించాలి

**-లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సను విజయవంతం హర్షణీయం**
**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పనిచేసే వైద్యులు ఓ మహిళకి లేప్రోస్కోపిక్ సర్జరీ ద్వారా తొలిసారి నిర్వహించిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సను లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వెంకట్ తో కూడిన వైద్యులు సిబ్బంది విజయవంతంగా నిర్వహించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం తన ఛాంబర్లో లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించిన డాక్టర్లను ఆయన శాలువాలతో సత్కరించిన అనంతరం మాట్లాడుతూ బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన పేరు మాల్ల రమణకు పిత్తాశయంలో రాళ్లు ఉండడంతో రెండు లక్షల రూపాయలు ఖర్చయ్యే శస్త్ర చికిత్సను చేయించుకునే స్తోమత లేకపోవడంతో వారు ఏరియా వైద్యశాల పర్యవేక్షకుడు రామకృష్ణను సంప్రదించగా రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద తొలి లాప్రోస్కోపిక్ పద్ధతిలో శస్త్రచికిత్స నిర్వహించగా అది విజయవంతమైనట్లు ఆయన అన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే అమాయక గిరిజనులు సరియైన అవగాహన లేక ఇటువంటి భయంకరమైన వ్యాధులతో ఇబ్బందులు పడుతుంటారని, అందుకు వైద్య సిబ్బంది అటువంటి వారిని గుర్తించి తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని అన్నారు. ఇప్పుడు ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటాయని అందుకు ఏరియా ఆసుపత్రిలో పనిచేసే డ్యూటీ డాక్టర్లు 24 గంటలు ఆస్పత్రిలో ఉండే రోగులకు వైద్య సేవలు అందించాలని, గోదావరి వరదలు కూడా పెరగవచ్చని ముంపు ప్రాంతాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు చేసే ఇప్పటినుండి ప్రణాళికలు రూపొందించుకోని సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డిఎం హెచ్ఓ డాక్టర్ చైతన్య, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వెంకటరాజ్, డాక్టర్ నికిత తదితరులు పాల్గొన్నారు.






## జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సత్వర పరిష్కారం

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల జారీ**

**- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి వినతి**



**ఖమ్మం జూలై 14, ప్రభాతవార్త :**

ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ..తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, తదితర సమస్యలను యూనియన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ..ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అంశం చాలా ప్రాముఖ్యమైనదని, ఈ సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఎవరు కూడా అధర్య పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు ..ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్ టి వి ఉదయ్, టి. ఎస్. చక్రవర్తి , సీనియర్ నాయకులు రామ్ శెట్టి విజేత, మందుల ఉపేందర్, హరీష్, శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు ముత్యాల రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కర్రీష అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు మూల జీవన్ రెడ్డి, మెట్రో వెంకటరెడ్డి, పానకాలరావు, అంతోటి శ్రీనివాస్, వెంకటకృష్ణ, మోహన్, గోవిందు, వంగూరి ఈశ్వరి, తిరుపతిరావు, వుల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, ఆర్ టి వి. శేఖర్ , సాయి, సీకే న్యూస్ ఉపేందర్, పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, ఎస్.డి యాదగిరి, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, శ్రీధర్, వేణుగోపాల్, పి.వి. సునీల్, సతీష్, సాయి కార్తీక్, గణేష్, మురళి, కళ్యాణ్, నున్న నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## అర్థశాస్త్రంలో పీజీ కళాశాల విద్యార్థులు గోల్డ్ మెడల్స్

**- అభినందించిన ప్రిన్సిపాల్**



**ఖమ్మం, విద్యా విభాగం జూలై 14, ప్రభాతవార్త:**

నగరంలో కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల అర్థశాస్త్ర విభాగంలో 13 మంది విద్యార్థులు బంగారు పథకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ తెలిపారు. సోమవారం కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. 2016 నుంచి 2021 విద్యా సంవత్సరాలలో వీరు యూనివర్సిటీ టాపర్లుగా నిలిచి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారన్నారు. ఇటీవల కాకతీయ యూనివర్సిటీ వరంగల్ లో జరిగిన స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పథకాలు పొందినట్లు తెలిపారు. పథకాలు సాధించిన వారిలో నంద్రు బాబురావు, ఎస్ కె బాజీ, నరసింహారావు, అశోక్, కాంచన, కావ్య, రమ్య , హాతీరామ్ నాయక్, నాగార్జున, దీప్తి , ఉమ ఉన్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని కళాశాలకు, అధ్యాపకులకు పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మోదుగు శ్యాంబాబు, అధ్యాపకులు డాక్టర్ తడికమళ్ళ శేఖర్, డాక్టర్ జగజీవన్ రావు, డాక్టర్ చలపతి రావు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాలలో 41 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం విద్యా విభాగం జూలై 14, ప్రభాతవార్త:**

మనదేశం ప్రపంచ దేశాలకు మేధావులను అందించే కర్మాగారం అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అన్నారు. ప్రముఖ సంస్థ టెక్ స్కై సోమవారం తమ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఎంపిక పరీక్షలలో తమ విద్యార్థులు అసమాన ప్రతిభను కనబరచి 41 మంది ఐ.టి. రిక్రూటర్స్ , బెంచ్ సేల్స్ రిక్రూటర్స్ గా ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ అమెరికా వంటి దేశాలకు నిపుణులను ఎగుమతి చేయటంలో తమ వంతుగా కృషి చేస్తున్న టెక్ స్కై సంస్థలో తమ విద్యార్థులు వారధిగా నిలవటం తమపై మరింత బాధ్యతను పెంచిందని వారు అభిప్రాయపడ్డారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట కమ్యూనికేషన్ టెస్ట్లో 64 మంది ఎంపిక అవ్వగా, చివరి హెచ్. ఆర్. రౌండ్లో 41 మంది అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 3 నెలల పాటు శిక్షణలో భాగంగా 2.20 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం 3 లక్షల పై చిలుకు వార్షిక ఆదాయం పొందుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్, టెక్ స్కై సీనియర్ హెచ్.ఆర్. యస్. రవితేజ, హెచ్.ఆర్. యన్. దుర్గా ప్రసాద్, ఇమిగ్రేషన్ స్పెషలిస్ట్ టి. నరేష్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బుద్ధునితో నా ప్రయాణం నాటకం

**ఖమ్మం కల్చరల్ జూలై 14 ప్రభాతవార్త:**





అభ్యుదయ అకాడమీ సమర్పించిన బుద్ధినితో ప్రయాణం నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆదివారం రాత్రి భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రదర్శించిన నాటకం ఆద్యాంతం ఆలోచింపజేస్తూ సిద్ధార్థుడు వివాహం గౌతమ్ బుద్ధుడుగా మారిన తీరు ఆనాటి సంఘటనలు కండ్ల కట్టినట్టుగా మధురమైన గానాలతో నృత్యరూపకంగా ఆకట్టుకున్నారు నూతన సాంకేతికతో డైలాగులను వినిపిస్తూ నటీనటులు నటించను తీరు గొప్పగా ఉంది నాటకం చూస్తున్న తీరు సినిమాను పోలి ఉండటంతో ప్రేక్షకులు ఆసక్తిగా తిలకించారు తొలుత గౌతమ్ బుద్ధుడు బౌద్ధ మతానికి ఆకర్షితులైన తీరు తెన్నులు ప్రేక్షకులను ఆకట్టుకుంది సినిమా చూస్తున్నావా నాటకాన్ని చూస్తున్నామా అని ప్రేక్షకులు మై మర్చిపోయారు . బుద్ధుని చరిత్ర స్పష్టంగా సజీవ దృశ్యంగా కన్నుల ముందు ఉంచారు. నటీనటులు తమ పాత్రలకు జీవం పోశారు భక్త రామదాసు కళా క్షేత్రం ప్రేక్షకులతో నిండిపోయింది. అద్భుత దృశ్యాలతో ప్రేక్షకులను రంజింప చేశారు

## వన మహోత్సవ విజయవంతానికి పటిష్ట కార్యాచరణ

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ప్రభుత్వ గురుకులాల్లో శుచి, శుభ్రత పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ**

**- రెవెన్యూ, అటవీ భూముల సమస్యలు సమన్వయంతో పరిష్కరించాలి**

**ఖమ్మం, జూలై 14, ప్రభాతవార్త:**



వన మహోత్సవం విజయవంతానికి ప్రణాళిక చేసి, పటిష్ట కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి రెవెన్యూ, అటవీ భూములు, వన మహోత్సవం, ప్రభుత్వ గురుకులాల్లో శుచి, శుభ్రతపై రెవెన్యూ, అటవీ, గురుకులాల ప్రాంతీయ అధికారులతో సోమవారం సమీక్షించారు. జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలాల వారిగా 10 ఎకరాలకు తక్కువ కాకుండా బ్లాకుల గుర్తింపు చేయాలన్నారు. అటవీ యేతర భూముల్లో మియావాకి తరహాలో మొక్కలు నాటి ప్రకృతి వనాల ఏర్పాటు చేయాలన్నారు. నాటిన మొక్కల సంరక్షణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థలాల గుర్తింపు చేసి, పిట్టింగ్, ప్లాంటింగ్ కి ప్రణాళిక చేయాలన్నారు. జూలై ఆఖరి వారంలోగా బ్లాకుల్లో ప్లాటింగ్ పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఇప్పటికే 7 మండలాల్లో గుర్తించిన బ్లాకుల్లో ఏ తరహా మొక్కలు నాటాలి, వాటరింగ్, వాచ్ అండ్ వార్డ్ తదితర అన్ని ఏర్పాట్లకు ప్రణాళికాబద్ధంగా అటవీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కు కార్యాచరణ ప్రణాళిక చేయాలన్నారు. రహదారుల కిరువైపుల బుష్ క్లియరెన్స్, పిట్టింగ్ చేపట్టి, రహదారుల కిరువైపుల పచ్చదనం పెంపొందించాలన్నారు. ప్రభుత్వ గురుకులాల్లో ఒక్క చోట ఫుడ్ పాయిజన్ అనే మాట రాకూడదని, ఈ దిశగా సంబంధిత ఆర్సీఓ లు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం గురుకులాల్లో పిల్లలకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నదని అన్నారు. శుచి, శుభ్రమైన ఆహారం పిల్లలకు అందించేలా చూడాలన్నారు. తహసీల్దార్ లు వారి పరిధిలోని ప్రభుత్వ గురుకులాల సందర్శన వారానికి ఒక సారైనా చేపట్టి, పరిసరాలు, కిచెన్, వంటలు ఎలా జరుగుతున్నాయి తనిఖీలు చేయాలని, పిల్లలతో భోజనం చేయాలని, పిల్లలకు, సిబ్బందికి శుచి, శుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. టేస్ట్ కమిటీ, ఫుడ్ కమిటీ, హైజిన్ కమిటీ, హెల్త్ కమిటీ, స్టూడెంట్ కమిటీ లు క్రియాశీలకంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. శాఖల వారిగా ప్రభుత్వ గురుకులాల్లో ఆర్సీవోలు చేపడుతున్న పర్యవేక్షణ చర్యలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలాల వారిగా ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, అటవీ భూముల పరిస్థితిపై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. అటవీ, రెవెన్యూ భూముల వివాదాలు జాయింట్ సర్వే తో ఇరు శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలి. మండలాల నుండి సమాచారం సంబంధిత తహసీల్దార్ ల నుండి రావాలని అన్నారు. ఏ సంఘటన జరిగిన అది వెంటనే తహసీల్దార్ లు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఆర్డీవోలు నర్సింహారావు, వివిధ శాఖల ఆర్సీవోలు, రాజేందర్ గౌడ్, అదనపు డిఆర్డీవోశిరీష, జిల్లాలోని ఫారెస్ట్ రేంజ్ అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లారీలకు కోల్‌లోడింగ్ ఇవ్వాలి

**- రెండు నెలలుగా లోడింగ్‌లేక అనేక ఇబ్బందులు**

**- సీపీఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు**



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 14 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో లారీలకు కోల్ లోడింగ్ ఇవ్వాలని సీపీఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇప్పటికే రెండు నెలలుగా లారీలకు బొగ్గుపెళ్ల ఇవ్వట్లేదన్నారు. లారీలకు లోడింగ్ లేకపోవడంతో లారీ ఓనర్లతో పాటు కోల్‌లోడింగ్‌పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలన్నీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. ఒకవేళన అప్పుడో ఇప్పుడో లారీలకు లోడింగ్ ఇచ్చినా నాణ్యమైన బొగ్గు ఇవ్వడంలేదన్నారు. నాణ్యమైన బొగ్గును ఇవ్వకపోవడంవలన కోల్ పరిమిట్లన్నీ వెనక్కు వెళ్లిపోతున్నాయన్నారు. లారీలకు లోడింగ్ లేకపోవడంతో లారీఓనర్లు ఫైనాన్స్‌లు, టాక్స్ కిస్తీలు కట్టలేక ఎనోనన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా లారీలకు కోల్ లోడింగ్ ఇవ్వాలని నాణ్యమైన బొగ్గు సప్లై చేయాలని అన్నారు. సింగరేణి సంస్థ కోసం ఈ ప్రాంత ప్రజలు ఎన్నో త్యాగాలు చేశారని, ఓసీల విస్తరణకు, కొత్తఓసీల ఏర్పాటుకు అనేక రకాలుగా సహకరించడం జరిగిందన్నారు. ఒకప్పుడు లారీలు కొనుక్కోవాలని సింగరేణి యాజమాన్యమే ప్రోత్సహించిందని, 800లారీలు ఉన్న అసోసియేషన్ 200లారీలకు వచ్చిందన్నారు. లోడింగ్ లేకపోవడంవలన లారీలన్నీ ఫైనాన్స్ వారు లాక్కెళ్లడంతో పాటు కొంతమంది లారీలు అమ్మేసుకున్నారన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ప్రత్యేకదృష్టిపెట్టి లోడింగ్ ఇవ్వాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని అన్నారు. లారీలకు లోడింగ్‌లేక రోడ్డుపై పెట్టుకుంటే పోలీస్‌శాఖవారు ఫైన్లువేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు జి.వెంకటేశ్వర్లు, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసత్యనారాయణ, మేరెడ్డి సురేందర్‌రెడ్డి, అడపా స్వామి, తూపూడి గోవింద్, పెన్నపురెడ్డి జయ్‌పాల్‌రెడ్డి, కుమ్మరికుంట్ల వెంకటసోములు, జుమ్మారి వెంకన్నబాబు, బానోత్ భాస్కర్, ఎం.శ్రీనివాస్, ఎండీ.గౌస్, ఉప్పలయ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేయాలి

**- మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు**



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 14 :

మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గోదావరివరదలు-2025 పై మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వరదల సమయంలో అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ముంపు గ్రామాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అద్దంకి నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, సీఐ పి.నాగబాబు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, ఎంఈవో స్వర్ణజ్యోతి, డాక్టర్ నిషాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 3రోజులపాటు ఆధార్ అప్‌డేట్

**- మణుగూరు తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు**



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 14 :

దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆధార్ అప్‌డేట్‌లో భాగంగా పినపాక నియోజకవర్గ పరిధిలో మణుగూరు, పినపాక, కరకగూడెం, అశ్వాపురం మండలాల ప్రజల సౌకర్యార్థం మణుగూరు కేంద్రంలో ఆధార్ అప్‌డేట్ కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక సెంటర్ నేటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటుందని మణుగూరు తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావులు సంయుక్తంగా ప్రకటించారు. సోమవారం వారు మణుగూరు వాసవీనగర్‌లోని గిరిజనభవన్ నందు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో మూడురోజుల పాటు ప్రత్యేకడ్రైవ్‌గా ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ఆధార్‌లోని వివిధ అంశాలకు సంబంధించి అప్‌డేట్ ప్రక్రియను ఈ కార్యక్రమంలో నిర్వహిస్తారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువు కోవాలి

**- మణుగూరులో విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం**



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 14 :

ప్రతి ఒక్క విద్యార్థి పట్టుదలతో చదువుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు జడ్పీ కోఏడ్యుకేషన్ హైస్కూల్‌లో ఐటీసీ బీపీఎల్‌వారి ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసి మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో ఐటీసీ బీపీఎల్ వారు 325 సైకిళ్లు ఉచితంగా విద్యార్థినిలకు అందజేస్తున్నారని అందులో భాగంగా మణుగూరు మండలంలో 47 సైకిళ్లు అందజేసినట్లు తెలిపారు. విద్యా రంగంలో పెనుమార్పులు వస్తున్నాయని, రాష్ట్ర ముఖ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోట్ల రూపాయల నిధులు విద్య కోసం వెచ్చిస్తున్నారన్నారు. మణుగూరు మండలంలో రూ. 200 కోట్లు వ్యయంతో ఇంటిగ్రెటెడ్ విద్యాసంస్థలు ఏర్పాటు చేయనున్నట్లు, ఈ భవన నిర్మాణ పనులకు త్వరలోనే శంకుస్థాపనలు జరుగనున్నట్లు తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వ ఐటీఐల్లో 2 ఏటీసీ సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుతుందన్నారు. ఇప్పటికే భవన నిర్మాణాలు పూర్తి అయినట్లు, త్వరలోనే ప్రారంభిచనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.నరేష్, ఎంపీడీవో టి. శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీవో పి. వెంకటేశ్వర్లు, హెచ్‌ఎంలు నాగశ్రీ, యశోద, ఐటీసీ బీపీఎల్ చీఫ్ మేనేజర్ చెంగల్‌రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి. నవీన్, సౌజన్య, శివసైదులు తదితరులు పాల్గొన్నారు.






# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పెనాల్టీ యోచన విరమించుకోవాలి

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్)కు ఐఎఫ్‌టీయూ, హెచ్‌ఎంఎస్‌ల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 14 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ నెల 9న సార్వత్రికసమ్మెలో పాల్గొన్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ యోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏరియా ఐఎఫ్‌టీయూ, హెచ్‌ఎంఎస్ యూనియన్ల ఆధ్వర్యంలో సోమవారం ఏరియా డీజీఎం(పర్సనల్)ఎస్.రమేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ బ్రాంచి ఉపాధ్యక్షురాలు కొడిపల్లి శ్రీలత, ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్డీ నాసర్‌పాష, ఎ.మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 14 :



మణుగూరు మండలంలోని మల్లారం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాహుల్‌రెడ్డి, ఏఈవో కొమరం లక్ష్మణ్‌రావులు సోమవారం రైతుల పొలాలను సందర్శించి వరి పొలాల్లో అజోల్లా వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ కోండ్రు మల్లేష్, కారం రమేష్, చుక్కమ్మ వివేక్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం ధర్నా

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 14 :

మండలంలోని ముత్యాలమ్మనగర్ గ్రామపంచాయతీలో విద్యుత్‌దీపాలు ఏర్పాటుచేయాలని, ప్రతిరోజు మంచినీరు సరఫరా చేయాలని, మురికి కాల్వలు శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, నైనారపు నాగేశ్వరరావు, పద్మ, గౌరి, రాజమ్మ, సారిక, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ మండల కార్యదర్శిగా బొప్పిశెట్టి సత్యనారాయణ

ఇల్లందు, అర్బన్, జూలై 14, ప్రభాతవార్త :

సిపిఐ ఇల్లందు మండల కార్యదర్శిగా బొప్పిశెట్టి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం 21 ఏరియాలోని కొవ్వూరి రాయలింగు సభలో సిపిఐ 19వ మండల మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శిగా బొప్పిశెట్టి సత్యనారాయణను



ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాష తెలిపారు. సహాయ కార్యదర్శులుగా బసిపాక రవి, ఆకుల చంద్రావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిత్యం పోరాటం చేస్తామని, సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు.




# సీతారామ ప్రాజెక్టులో భద్రాది జిల్లాకు అన్యాయం

ఇల్లందు, అర్బన్, జూలై 14, ప్రభాతవార్త :

సీతారామ ప్రాజెక్టు లో భద్రాది కొత్తగూడెం జిల్లాకు అన్యాయం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్. కె. సాబీర్ భాష అన్నారు. సోమవారం 21 ఏరియా లోని కొవ్వూరి రాయలింగు సభా ప్రాంగణంలో జరిగిన 19వ సిపిఐ మండల మహాసభలో ఎస్. కె. సాబీర్ పాషా మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు రీ డిజైన్ ద్వారా ఇల్లందు, డోర్నకల్ మహబూబాబాద్, పినపాక నియోజకవర్గాలకు అన్యాయం జరిగిందన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో సిపిఐ పాత్ర ఎంతో ఉందన్నారు. డిసెంబర్ 26న సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందన్నారు. 21 ఏరియాకి సిపిఐ కి కంచుకోట లాంటిదని, ఎంతోమంది సిపిఐ నాయకులు 21 ఏరియా తయారుచేసిందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలకు అన్యాయం చేయడానికి చూస్తుందన్నారు. అఖిలపక్ష నాయకులు జులై 9న జరిగిన దేశవ్యాప్త సమ్మెలో 25 కోట్లకు పైగా సంఘటిత, అసంఘటిత కార్మికులు రోడ్లపైకి రావడంతో బిజెపి ప్రభుత్వం భయాందోళనకు గురైందన్నారు. సమ్మెలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికునికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ప్రభుత్వంలో ప్రజలు వాడే నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు బాగా పెరిగాయి అన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను అదాని, అంబానీలకు కట్టబెట్టి ప్రైవేటుపరం చేయడానికి బిజెపి ప్రభుత్వం చూస్తుందన్నారు. దేశంలో 37 ఓట్లతో గెలిచిన బిజెపి ప్రభుత్వం, కార్మిక సంఘాలకు 51 మద్దతు ఉంటేనే కొనసాగుతాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో




మావోయిస్టులు, ఆదివాసి ప్రజలు రెండు వేల మందికి పైగా బిజెపి దహన కాండకు మృతి చెందారన్నారు. 2026 మార్చి లోపు మావోయిస్టులను అంతం చేయడం కాదు, 2026 లోపు దేశంలో విద్య, వైద్యం, రైతుల గిట్టుబాటు ధర అందించాలన్నారు. మణుగూరు ఏరియాలో ఓసి నిర్వాసితులకు ప్యాకేజీ ఇచ్చిన విధంగానే పూసపల్లి ఓసి లో నిర్వాసిత ప్రాంతాలైన 21 ఏరియా, పూసపెల్లి, తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్, 24 ఏరియా వాసులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపచేయాలని, 2019 సింగరేణి చట్టం అమలు చేయాలని కోరారు. లేదంటే అఖిలపక్షం ఆధ్వర్యంలో సింగరేణి నిర్వాసిత ప్రాంత ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ఇల్లందును రెవెన్యూ డివిజన్ గా, బోడు, కొమరారం మండలాలను ఏర్పాటు చేయాలన్నారు. సిపిఐ అధికార పార్టీతో కలిసి ఉన్న ప్రజలు ఎదుర్కొనే ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బంధం నాగయ్య, ఇల్లందు పట్టణ మహిళ కార్యదర్శి కమటం చంద్రకళ, ఇల్లందు మండల మహిళా కార్యదర్శి తడికల శ్రీలక్ష్మి, ఉడుత ఐలయ్య, వడ్ల శీను సుందర్, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నపై తక్షణమే చర్యలు తీసుకోవాలి: బిఆర్ఎస్



ఇల్లందు అర్బన్, జూలై 14 ప్రభాతవార్త :

బీసీల రిజర్వేషన్ల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న భారత రాష్ట్ర సమితి శాసనమండలి సభ్యులు, జాగృతి వ్యవస్థాపక సభ్యురాలు కల్వకుంట్ల కవిత పై చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తు మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ,ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి తీరుతామని ప్రకటించి గద్దెనెక్కిన తర్వాత, ఇచ్చిన హామీ కోసం నెరవేర్చడం కోసం భారత రాష్ట్ర సమితి శాసనమండలి సభ్యులు మరియు జాగృతి వ్యవస్థాపక సభ్యులు కల్వకుంట్ల కవిత రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో బీసీ సదస్సులు ధర్నాలు దీక్షలు చేపడుతూ ఢిల్లీలో కూడా మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పైఒత్తిడితో తలోంచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఆమోదాన్ని హర్షిస్తూ జాగృతి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత గారు సంబరాలు జరుపుకుంటుంటే ఆ సంబరాలను హేళన చేస్తూ ఎమ్మెల్సీ కవిత గారిపై తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు మహిళలను కించపరిచే విధంగా ఉన్నాయని ఇంతటి దిగజారుడు నీచమైన మాటలను బహిరంగ సభలలో ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవారు బాధ్యతతో కూడిన సంభాషణలు చేయాలి కానీ ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం అమానుషమని ఒక మహిళా ఎమ్మెల్సీ కే ఇలాంటి పరిస్థితి ఉంటే రాష్ట్రంలో సాధారణ మహిళల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. తెలంగాణ సంస్కృతిని దిగజారుస్తూ, మహిళల గౌరవాన్ని భంగపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అడిగేందుకు వెళ్లిన జాగృతి నాయకుల పైన భౌతికంగా దాడి చేయడమే కాకుండా కాల్పులు జరపటాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన తెలుపడానికి వెళ్లిన జాగృతి కార్యకర్తల మీద విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన తీన్మార్ మల్లన్న సిబ్బందిపై 24 గంటలు గడచిన కూడా ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో సోషల్ మీడియాలలో ప్రభుత్వ వైఫల్యాల మీద పోస్టులు పెడుతున్న కార్యకర్తలను, నాయకులను, మహిళా జర్నలిస్టులను, అరెస్టు చేసి కేసులు పెడుతున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై, విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన అతని సిబ్బందిపై ఎందుకు.చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లన్న బే షరతుగా ఆమెకు క్షమాపణలు చెప్పేదాకా ఊరుకునే ప్రసక్తి లేదని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరి ఎస్ రంగనాథ్, ఇల్లందు మండలం మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర్ భావ్ సింగ్ నాయక్, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, నియోజకవర్గ సోషల్ మీడియా,యువజన విభాగం గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్,మరియు పట్టణ నాయకులు కడగంచి వీరస్వామి, నారపాక వసంతరావు, ఇల్లందు మండలం మరియు పట్టణ యువజన నాయకులు భూక్య సురేష్, లలిత్ కుమార్ పాసి, ములుగుండ ఉపేందర్ రావు, రామ్ లాల్ పాసి, సుందరగిరి శీను, కిషన్ పాసి,బజారు సత్యనారాయణ, పరకపల్లి రవి, ఎండి గౌస్,నారపకాయ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల జీతాలు చెల్లించాలని వినతి

ఇల్లందు, అర్బన్, జూలై 14, ప్రభాతవార్త :




సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలను చెల్లించాలని కోరుతూ సోమవారం ఐఎన్టియుసి, టియుసిఐ ఆధ్వర్యంలో డిజియం సివిల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీ, కాంట్రాక్టర్స్ కార్మికుల ఇంచార్జ్ గోచికొండ సత్యనారాయణ, టియుసిఐ జిల్లా కార్యదర్శి యాకుబ్ షావలి లు



మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు 7వ తేదీన జీతాలు చెల్లించాలని సర్కులర్ ఉన్న 14వ తేదీ వచ్చిన కానీ జీతాలు చెల్లించలేదన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులంటే లెక్కలేదన్నారు. జీతాలు పడకపోవడంతో కార్మికులకు అప్పుల వాళ్లు ఇంటి చుట్టూ తిరుగుతున్నారని, జీతాలు లేక, చెల్లించలేకపోతున్నారని, ద్వాక్రా, పొదుపు, ఇతర ఖర్చులు వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లను అడిగితే ఎకౌంట్ సెక్షన్లో బిల్లులు కావడం లేదని మేమేం చేయలేమని అంటున్నారని పేర్కొన్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని, లేని యెడల కార్మికులతో ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోన్ టిక్ కొలిమి విధానంలో బయోచార్ తయారీ

## - పరిశీలించిన కలెక్టర్

కొత్తగూడెం, జూలై 14 – ప్రభాతవార్త:

కోన్ టిక్ కొలిమి విధానంలో బయోచార్ తయారీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. సోమవారం నాడు చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ లోని డంపింగ్ యార్డ్ లోని సెగ్రిగేషన్ షెడ్ లో మట్టి మరియు మట్టి ఇటుకలతో నిర్మించిన కోన్ టిక్ కొలిమినందు ఎండిన సర్కారు తుమ్మ, చెట్ల కొమ్మలు చిన్న చిన్న ముక్కలుగా చేసి మంట ద్వారా బయోచార్ తయారు చేసే ప్రక్రియను పరిశీలించారు. ఈ విధంగా తయారైన బయోచార్ ( జీవ బొగ్గు )ను గోమూత్రం, గోవు పేడ లో కొన్ని రోజులు నిలువ ఉంచి, ఆరబెట్టి,పొడిచేసి పంటలకు సేంద్రియ ఎరువుగా వాడితే భూసారం అభివృద్ధి అవుతుందని, అధిక దిగుబడులు




పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీలలో గృహముల నుండి, షాపుల నుండి చెత్త సేకరించేటప్పుడు తడి చెత్త పొడి చెత్తగా వేరువేరుగా సేకరించాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లోని సెగ్రి గేషన్ షెడ్లలో తయారుచేసిన( కూరగాయ వ్యర్థాలు ) కంపోస్ట్ ఎరువును కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుభాషిని, డీఎల్పీఓ ప్రభాకర్ రావు, ఎంపీ ఓ సత్యనారాయణ, డి ఆర్ డి ఏ ఈ సి రాజు, ఎంఈఓ రాజేశ్వరి, ఏఈఓ మమత తదితరులు పాల్గొన్నారు.

## ఎఐ టెక్నాలజీతో మెరుగైన బోధన: హెచ్ఎం హరిత

అశ్వారావుపేట రూరల్, జూలై 14 (ప్రభాతవార్త):

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ తో విద్యార్థులకు మెరుగైన బోధన అందుతుందని అశ్వారావుపేట కాంప్లెక్సు హెచ్ఎం హరిత పేర్కొన్నారు. సోమవారం కాంప్లెక్స్ పరిధిలోని పాపిడిగూడెం, చిన్నంశెట్టిబజార్ పాఠశాలలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పాపిడిగూడెం పాఠశాలలో జరుగుతున్న ఎఐ టెక్నాలజీ బోధనను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తు అంతా ఎఐ టెక్నాలజీతోనే ముడిపడి ఉందని అందుకే తెలంగాణా ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుండే ఈ టెక్నాలజీతో బోధనను అందిస్తుందని తద్వారా విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుందని అన్నారు. బోధనలో విద్యార్థులకు అక్కడి ఉపాధ్యాయురాలు రేవతి ప్రభుత్వం అందించిన ట్యాబ్ సహాయంతో ఎఐ



టెక్నాలజీ ద్వారా 3,4,5 తరగతులకు బోధన చేస్తున్న తీరును పరిశీలించి సూచనలు ఇచ్చారు. తరువాత చిన్నంశెట్టి బజార్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి రికార్డులను, విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈమె తో పాటు సిఆర్పి ప్రభాకరాచార్యులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేటలో గడప గపడకు సిపిఐ విరాళాల సేకరణ

అశ్వారావుపేట రూరల్, జ్యూలై 14 (ప్రభాతవార్త):

ఈ నెల 26,27 తేదీల్లో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం 3వ జిల్లా మహాసభ ల సందర్భంగా సోమవారం సిపిఐ అశ్వారావుపేట పట్టణ సమితి ఆధ్వర్యంలో గడప గడపకు విరాళాల సేకరణ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది. ఈ క్రమంలో స్థానిక సయ్యద్ మీయాజాని భవన్ ( సిపిఐ పార్టీ ఆఫీస్) నుండి మొదలుకొని సిపిఐ పట్టణ కౌన్సిల్ సభ్యులందరూ టౌన్ మొత్తం తిరుగుతూ విరాళాలు సేకరించారు. పట్టణంలోని వ్యాపారస్తులు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించారు. జిల్లా మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి సిపిఐ కార్యకర్త, నాయకులు ఉత్సాహంగా



ముందుకు వచ్చి తమ వంతు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, ఏఐటీయుసి జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, ముత్యాల విశ్వనాథం, గన్నిన రామకృష్ణ, నూకవరపు విజయ్ కాంత్, సిపిఐ పట్టణ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణ అవగాహన సదస్సు

దమ్మపేట రూరల్, జూలై 14 (ప్రభాతవార్త :

బూత్ లెవెల్ అధికారులకు ఓటర్ జాబితా సవరణకు సంబంధించిన స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే పై మండల పరిషత్ కార్యాలయంలో తాహసిల్దార్ భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్ల ద్వారా మండలంలోని 52 మంది బూత్ లెవెల్ అధికారులకు ఓటర్ జాబితా సవరణ, సర్వేకు సంబంధించి అవగాహన కల్పించడం జరిగింది అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి ఎలక్షన్ డిటి. హుస్సేన్ రెవెన్యూ




అధికారులు పాల్గొన్నారు.

## మూడు రోజులపాటు మెగా ఆధార్ క్యాంప్

దమ్మపేట రూరల్, జూలై 14 (ప్రభాతవార్త :

నేటి నుండి మూడు రోజులు పాటు మెగా ఆధార్ క్యాంప్ మండల పరిషత్ కార్యాలయం దమ్మ పేటలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రవీంద్ర రెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు. ఆధార్ కార్డులో మార్పుల కొరకు ప్రస్తుత ఆధార్ కార్డు ,వాటర్ కార్డు, మీసేవ బర్త్



సర్టిఫికెట్, ఓటర్ ఐడి, రెసిడెన్సి సర్టిఫికెట్ తో పాటు ఉదయం 10 గంటలకు దమ్మపేట ఎంపీడీవో కార్యాలయంలో హాజరు కాగలరని తెలిపారు. ములకలపల్లి, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## చదువు సంస్కారాన్ని నేర్పుతుంది...

- ఉన్నతమైన విద్య ఉపాధి మార్గాలు చూపుతుంది
- ప్రతిభ కలిగిన పిల్లలను సమాజానికి అందించడమే లక్ష్యంగా..
- చదవాలి అందరూ ఎదగాలి అనే నినాదం ఫౌండేషన్ లక్ష్యం
- నాగారం ప్రభుత్వ పాఠశాలలకు.. రూ 50 వేలతో నోటు పుస్తకాల పంపిణీ, వంట షెడ్డు నిర్మాణం
- కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి

పాల్వంచ, జూలై 14 - (ప్రభాతవార్త:



సమాజంలో మనిషి మనుగడ కొనసాగాలంటే అది చదువుతోటే సాధ్యమని విలువలతో కూడిన చదువు వ్యక్తి యొక్క సంస్కారాన్ని నేర్పుతుందని, ఉన్నతమైన విద్య ఉపాధి మార్గాలు చూపుతుందని అందుకు అనుగుణంగా అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే నినాదంతో కొల్లి ఫౌండేషన్ సమాజంలో నిత్యం సహకారం అందిస్తూ ప్రతిభగల విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని అందుకు నిత్యం సిద్ధంగా ఉన్నామని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి పేర్కొన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని నాగారం ప్రభుత్వ ఉన్నత



పాఠశాలకు రూ. 30 వేల ఖరీదైన వంటషెడ్ నిర్మాణానికి కావలసిన నిధులు, మండల పరిషత్ విద్యార్థులకు రూ 20 వేల ఖరీదు తో నోటు పుస్తకాలు కొల్లి ఫౌండేషన్ ద్వారా వితరణగా అందజేశారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పన చౌదరి విద్యార్థులతో మమేకమై చదువుతోపాటు మంచి లక్షణాలను అలవర్చుకోవాలని ప్రతి విద్యార్థికి ప్రతిభ ఉంటుందని ఆ ప్రతిభను సమయానుకూలంగా ప్రదర్శిస్తే అనుకున్న లక్ష్యాలను అవలీలగా సాధిస్తారని ఒక వంటఅమ్మగా కల్పనా చౌదరి పాఠశాల విద్యార్థులకు విషదీక కరించారు. తాను కూడా ఎంతో కష్టపడి చదువుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలిచానని అందుకు అనుగుణంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉంటేనే సమాజం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల మధ్యాహ్న భోజన సహపంక్తి భోజనం చేశారు. క్రమక్రమంగా మారుతున్న సమాజం కోసం ప్రభుత్వ పాఠశాలలు శరవేగంగా అభివృద్ధి చెందాలని నాణ్యమైన విద్య బోధన అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, సామాజిక సేవకులు ఉపేందర్ నాయక్ మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ వర్గం మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

దమ్మపేట, జూలై 14 (ప్రభాతవార్త:



దమ్మపేట మాజీ ఎంపిపి, సర్పంచ్ పానుగంటి సత్యం జ్ఞాపకార్థం మనవేధిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. సోమవారం దమ్మపేటతో పాటు నెమలిపేట, బంజారా కాలనీ, కొత్తపేట, అర్బన్ కాలనీ, మల్లారం, నల్లకుంట ఎంపీపీఎస్ పాఠశాలల విద్యార్థులకు రూ.20ల విలువ చేసే నోటు పుస్తకాలు, పెన్నులు ఇతర సామగ్రి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనవేధిక సంఘం సలహాదారులు సత్యం తనయుడు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ అద్భుతంగా, గౌరవంగా ఉంటుందన్నారు. దాతలు ఇస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న 48మనవేధిక సంఘం సభ్యులం వారి వ్యాపార అభివృద్ధికి ఉపయోగపడే విధంగా సభ్యులందరూ కలిసి కొంత అమౌంట్ని కేటాయించి, మరికొంత అమౌంట్ ని సేవా కార్యక్రమాలకు వాడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామానికి ఎన్నో మంచి కార్యక్రమాలు మనవేధిక సంఘం ద్వారా చేయాలని అనుకుంటున్నామన్నారు. ఎంపీపీఎస్ కొత్తపేట పాఠశాలలో మనవేధిక సంఘం సభ్యులతో కలిసి దమ్మపేట డిసిసిబి బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ చింతలపూడి రూప పుట్టినరోజు ఈ సందర్భంగా వారు కూడా పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు పెట్టుకునే బ్యాగులను, పండ్లను పంచారు. ఈ కార్యక్రమం చేయడానికి ప్రోత్సాహం ఇచ్చిన ఎంఈఓ కీసరి లక్ష్మి, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, టీచర్లకు, సంఘం సభ్యులు ప్రతిఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనవేధిక సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు కొప్పుల వెంకటరమణ, నిర్వాహకులు ఆరేపల్లి మహాలక్ష్మి, చిలుకుత్తుల ప్రశాంత్, సలహాదారులు పానుగంటి రామారావు, లక్ష్మణ్ గౌడ్, వేణు, కొప్పుల నాగరాజు, వరలక్ష్మీ సభ్యులు దాసరి సోమేశ్వరరావు, ఈడా ఏసులక్ష్మి, దాసరి భాగ్యలక్ష్మి, దాసరి సునీల్, సంధ్య, నాగమణి, రాములమ్మ, లక్ష్మి, రాజమ్మ, కవిత, చక్రధరరావు, నాగు తదితరులు పాల్గొన్నారు.



## ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ కమీషనర్ నాగరాజు సూచన

అశ్వారావుపేట రూరల్, జూలై 14 (ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దమ్మపేటలో మూడురోజుల పాటు జరిగే ఆధార్ స్పెషల్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 15, 16, 17 తేదీలలో దమ్మపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద మూడు రోజుల ప్రత్యేక ఆధార్ స్పెషల్ క్యాంపు జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపులో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు మీసేవ బర్త్ సర్టిఫికెట్ ఆధారంగా ఆధార్ నమోదు, బయోమెట్రిక్ ఫోటో అప్డేట్, పుట్టిన తేదీ సరిచేయడం, ఇంటిపేరు మార్చడం, అడ్రస్ మార్చడం తదితర సేవలు జరుగుతాయని కావున ఈ ప్రత్యేక ఆధార్ కార్డు స్పెషల్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రఘుపతి కుటుంబానికి అండగా ఉండేందుకే ఆర్థిక సాయం..

**తల్లాడ, జూలై 14, ప్రభాతవార్త:**

తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన హోంగార్డు రఘుపతి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న తన తోటి హోంగార్డులు ఆయన కుటుంబానికి 46 వేల ఆర్థిక సాయం అందించారు. ఆ నగదును సోమవారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తోటి స్నేహితుడు అకాల మృతి చెందటం దురదృష్టకరమన్నారు. రఘుపతి కుటుంబానికి



అండగా ఉండేందుకే ఈ ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ లు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## వైరా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో 1లక్ష 35వేల ఆర్థిక సాయం..

**వైరా జూలై 14 ప్రభాతవార్త:**

వైరా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందించారు. ఆర్యవైశ్యులందరూ తమతమ వంతు ఆర్థిక విరాళాలను సేకరించి బాధిత కుటుంబాలకు అందజేశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కొల్లా రామారావు కుటుంబానికి వేల రూ 78,500 రాయల శ్రీనివాసరావు కుటుంబానికి 46,500 నగదు విద్యార్థికి విద్య అవసరత నిమిత్తం 10వేల రూపాయలు ఆర్యవైశ్య దాతల సహకారంతో అందజేసినారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమ విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి,వైరా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ వైద్య విద్య తోపాటు కుటుంబ ఆర్థిక నేపథ్యంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆర్యవైశ్య కుటుంబాల పరిస్థితులు



తమ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి ఆర్థిక విరాళాలు సేకరించామన్నారు.. ఆర్యవైశ్యులందరూ చైతన్యవంతులుగా వ్యవహరించి బాధిత కుటుంబాలకు తమ వంతుగా ఎంతోకంత సాయం అందించేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు..ఆర్థిక విరాళాలు అందించిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు,మిట్టపల్లి సత్యంబాబు, కొణతలపల్లి వెంకట సుబ్బారావు వజినేపల్లి చక్రవర్తి,నూకల ప్రసాద్ రావు,గజ్జల కృష్ణమూర్తి నాళ్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..

## సాగులో ఉన్న ప్రతి రైతుకు హక్కు పత్రాలు ఇవ్వాలి

**తల్లాడ, జూలై 14, ప్రభాతవార్త:**



సాగులో ఉన్న ప్రతి రైతుకు హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఇటీవల కాలంలో నిర్వహించిన భూభారతి సదస్సులో వచ్చిన సమస్యలన్నీ పరిష్కరించాలని, సాగులో ప్రతి ఎకరానికి హక్కు పత్రాలు అందించి, ప్రభుత్వ పథకాలు అందివ్వాలని, ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని, ఆర్ఎస్ఆర్ పేరుతో కొంత మందికి పాస్ పుస్తకాలు ఇవ్వలేదని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి సమస్యల పరిష్కారం చూపించలేదని, ఇటీవల కాలంలో నిర్వహించిన భూభారతి సదస్సులో వచ్చిన సమస్యలే అందుకు నిదర్శనం అన్నారు. అనేకమంది పేదలు చిన్న సన్నకారు రైతులు సాగు చేసుకుంటున్న భూములకు ఇప్పటి వరకు హక్కు పత్రాలు లేవని సమగ్ర భూ సర్వే నిర్వహించి, సాగులో ఉన్న ప్రతి రైతుకు భూ భారతి ద్వారా హక్కు పత్రాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తల్లాడ మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు, అయినాల రామలింగేశ్వర రావు, పులి కృష్ణయ్య, నర్సిరెడ్డి, పసుపులేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే క్రమంలోని గ్రామ సభలు

**- గిరిజన గ్రామాలకు కనీస సదుపాయాలు**

**కారేపల్లి జులై 14 ప్రభాతవార్త :**

గిరిజన గ్రామాలకు కనీస సదుపాయాలు కల్పించడం సమస్యలు పరిష్కరించే క్రమంలోని గ్రామ సభలు ఏర్పాటు జరుగుతుందని ఐటీడీఏ తరపున ఆశ్రమ పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు పి ఈ టి వీరన్నలు అన్నారు . సింగరేణి మండలం బాజు మల్లయ్య గూడెం గ్రామము లో కేంద్ర ప్రభుత్వము ధర్తీ అభిజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకము లో భాగంగా సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం వ్యయం చేస్తున్న నిధుల వినియోగం సక్రమంగా జరుగుతుందా లేదా అని తెలుసుకోవడమే ఈ గ్రామ సభల ప్రధాన ఉద్దేశమని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరాలు నమోదు చేయుట సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ఈ పథకం కింద గిరిజన తండాలలో



గ్రామాలలో వారికి కావలసిన కనీస సదుపాయాలు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భవ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, విద్యుత్ సౌకర్యం ఉందా లేదా అందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు ఉన్నాయా లేవా గ్యాస్ వంటి తదితర అంశాలను సర్వే ద్వారా తెలుసుకొని అట్టి సర్వేను కేంద్ర ప్రభుత్వం లకు పంపించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సంబందించిన శాఖల ద్వారా వారికి కావలసిన కార్డులు వారి గ్రామములో నే అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ ఏఎన్ఎం ఉషారాణి, ఆశా వర్కర్లు, పాటిమీద గుంపు మీద గుంపు ఆశ ఈశ్వరమ్మ, చింతల తండా ఆశవిజయలక్ష్మి, బాజీ మల్లయ్య గూడెం ఆశ బి సుశీల అంగన్వాడి కార్యకర్త పాయం రాధమ్మ గ్రామస్తులు, మల్టీ పర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వానాకాలం పంటలలో కలుపు యాజమాన్యం, నానో ఎరువుల ఉపయోగంపై వీడియో కాన్ఫరెన్స్

**- కామేపల్లి ఏవో బి.తారాదేవి**

**కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం లో మంగళవారం ఉదయం 10 గంటలకు కామేపల్లి, కొమ్మినేపల్లి,పాత లింగాల రైతు వేదిక లలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి సోమవారం తెలిపారు.వానకాలం పంటలలో కలుపు యాజమాన్యం, నానో యూరియా ఉపయోగాలు, వానాకాలం వరి పంటలో సమ గ్ర సస్యరక్షణ , యాజమాన్య పద్ధతుల పై రైతులకు శాస్త్రవే త్తలు సలహాలు,సూచనలు చేస్తారని తెలిపారు.రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతు లు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని ఏవో తారా దేవి తెలిపారు.రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ ను విజయవంతం చేయాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల కుటుంబాల్లో వెలుగులు

**- తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్‌రెడ్డి గోపాల్ రెడ్డి**

**కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త :**



ఇందిరమ్మ ఇళ్ల పథకం తో రాష్ట్ర ప్రభుత్వం పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిందని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నా రు.కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు.అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సొంతిల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని



పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య,సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి శివయ్య, ధారావత్ బాలు నాయక్, బానోత్ రాందాస్ నాయక్, ఉపేందర్, గుండ్ల రమేష్, మోహన్, కృష్ణ, అజ్మీర సుశీల భాయ్, దారావత్ జ్యోతి తదితరులు పాల్గొన్నా రు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల సమ్మె సైరన్

కల్లూరు, జూలై 14, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి కార్మికులు సోమవారం నుంచి వేతనాలు కొరకు సమ్మె సైరన్ మోగించారు. కల్లూరు లోని హెల్త్ కమ్యూనిటీ ఆసుపత్రిలో గత మూడు నెలల నుంచి వేతనాలు రాకపోవటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు దీంతో నాలుగవ నెల గడుస్తున్నా వేతనాలు కార్మికులకు అందకపోవటంతో కార్మికుల అవస్థలు పడుతున్నట్లు, దీనివల్ల సోమవారం నుంచి వేతనాలు పడే వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రోజువారి నిరసన కార్యక్రమాలు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. చాలీచాలని వేతనాలతో రేక్కాడితే డొక్కాడని కుటుంబాల వారు జీవనం సాగక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వారికి వెంటనే వేతనాలు మంజూరు చేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, ప్రభుత్వ ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్




సెంటర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మధు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు దయాకర్ రావు లతోపాటు కార్మికులు పేషంట్ కేర్ ,స్వీపర్సు, సెక్యూరిటీ గార్డులు, వంశి నాగమణి , కోటేశ్వరి, రంజాన్ బి, లక్ష్మీ ప్రసన్న, మేరీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో మహిళకు చీరలు పంపిణీ చేసిన బిసి నేతలు..

**- ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీసీ నేత శ్రీనివాస్ జన్మదిన వేడుకలు**

సత్తుపల్లి జూలై 14 ప్రభాతవార్త :

సమాజంలో బీసీలు అధికంగా అత్యున్నత శాతం ఉన్నప్పటికీ విద్యా, వైద్య, ఉద్యోగ, రాజకీయ, పరంగా వివిధ రంగాల్లో వెనుకబడిన బీసీలకు రాజ్యాంగంలో కల్పించిన 42 శాతం రిజర్వేషన్ ప్రభుత్వాలు అమలు చేయాలని దీర్ఘకాలికంగా బీసీల తరపున పోరాటాలు చేస్తూ చిట్ట చివరకు ఇందిరమ్మ కాంగ్రెస్ పాలనలో ఈ సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కటంతో బీసీ సంఘాలు ఇటీవల జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా సోమవారం నాడు ఆ సంఘం ఆధ్వర్యంలోఖమ్మం,కొత్తగూడెం ,అశ్వారావుపేట,సత్తుపల్లి నియోజకవర్గంలో పాటుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలుచోట్ల ఆ సంఘం నేతలుఆధ్వర్యంలో



జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా వృద్ధులకువికలాంగులకు చిన్నారులకు యాచకులకు అన్నదాన కార్యక్రమాల్ని నిర్వహించారు. పలు వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి మహిళలకుచీరలుఅందించారు. విశేషమేమిటంటే శ్రీనివాస్ కేక్ కటింగ్ లకు శాలువాలకు ఫ్లెక్సీ లకు ఆడంబరాలకు దూరంగా ఉండటం విశేషం. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పేరం నాగబాబు యాదవ్,శ్రీనివాస్, సత్తుపల్లిలో మల్లెలి శ్రీనివాస్ మరీదు ప్రసాద్ తో పాటుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేకమందిసంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొని వేడుకలు నిర్వహించారు.

## మృతుల కుటుంబాలకు మత్స్య సహకార సంఘం చేయూత...

సత్తుపల్లి జూలై 14 ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం, బి గంగారం మత్స్యసహకార పాలకవర్గం, సంఘం సభ్యులు గత మూడు ఏళ్ల నుంచి గ్రామంలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు మానవతా దృక్పథంతో ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందిస్తూ ఆ కుటుంబ సభ్యులకు భరోసానిస్తూ అండగా నిలుస్తుంది., ఒక్కో కుటుంబానికి 9000 రూపాయలు చొప్పున ఇస్తూ వస్తున్నారు. ఈ ఏడాది ఆరుగురు చనిపోవడంతో ఆ కుటుంబాలకు ఇప్పటివరకు ఒక్కో కుటుంబానికి 9000 రూపాయలు చొప్పున ఇప్పటివరకు మత్స్యశాఖ సంఘం తరపున 54 వేల రూపాయలు చనిపోయిన మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మత్స్యశాఖ, పాలకవర్గ సొసైటీ అధ్యక్షులు పూకే. కన్నారావు, కాకా . రామచంద్రరావు, కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ పూకే. చలమారావు, మాజీ డైరెక్టర్ సోయం. కోటేశ్వరరావు, సోయం., వెంకటేశ్వరరావు సవలం. నాగరాజు, పూకే. విజయరావు, పూకే. వినయ్, పొట్ట శ్రీను, పూకే. సింగరాజు, పూకే. సత్యనారాయణ, వాడే.



మల్లేశ్వరరావు, వాడే. రాజా, సోరెం. మహేశ్వరరావు, సోయం. గోవిందరావు, పూకే. శివకృష్ణ, కావేటి . అప్పారావు. పాలెపు . శ్రీను,పూకే. రమేష్, ఆధ్వర్యంలో ఐకమత్యంగా ఉంటూ మత్స్యశాఖ పాలకవర్గం చేస్తున్న ఈ కార్యక్రమాన్నితెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట. రాగమయి దయానందు గంగారం మత్స్యశాఖ సంఘం సభ్యులను అభినందించారు. అలాగే జిల్లా మత్స్య శాఖ అధికారి తోపాటు గంగారం పెద్దలు మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు దాసరి. మధు మోహన్ రెడ్డి లు అభినందించారు.

## రుద్రాక్షపల్లిలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక...

**- డాక్టర్ మట్ట ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్లో చేరిక..**

సత్తుపల్లి జూలై 14 ప్రభాతవార్త :

సత్తుపల్లి మండలం రుద్రాక్ష పల్లి గ్రామంలో పలువురు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకున్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేస్తున్న ప్రజా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జిల్లాకు చెందిన మంత్రులైన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద లు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకుఆకర్షితులై రుద్రాక్ష పల్లి గ్రామంలో బిఆర్ఎస్ కు చెందిన మాజీ పంచాయతీ వార్డు సభ్యులు ఆ పార్టీ నాయకులు మూకుమ్మడిగా డాక్టర్ మట్టా దయానంద ఆధ్వర్యంలో మూడు రంగుల జెండా కప్పి వారిని పార్టీలో చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారి వివరాలు మాజీ వార్డ్ నెంబర్ ఏసురి ప్రసాద్, మాజీ వార్డ్ నెంబర్ లావుడ్య చెన్నారావు, మాజీ వార్డ్ నెంబర్ గంప మధు, ఆదివాసీ నాయకులు గంట చెన్న కేశవులు, ఆంగోతు శ్రీను ( టాపి శ్రీను), గంట అశోక్ కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు,రుద్రాక్షపల్లి పంచాయతీ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఒగ్గు భూపతి రెడ్డి, పిన్నమనేని దామోదర్ రావు, బత్తుల భరత్ కుమార్, హలవత్ అర్జున, ధరవత్ కృష్ణ, కోర్స వసంత రావు, కుంట కృష్ణ సోయం సత్యం,చీక్ల గోపి నాథ్, కొండ్రు ప్రతాప్, జారే బాబురావు, ధరవత్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..






## ఎమ్మెల్యేకుసమస్యలపై విన్నవించిన సిపిఐ, ఏఐటీయూసీ

కల్లూరు, జూలై 14, ప్రభాతవార్త:



స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం కల్లూరు లోని రైతు వేదికలో జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యలపై ఎమ్మెల్యేకు విన్నవించారు. స్త్రీ శక్తి భవనంలో మరుగుదొడ్ల నిర్మాణానికి గ్రామ సమైక్యల నుంచి 36000 వసూలు చేసి మండల సమైక్యలో ఏపిఎం బీరవెల్లి రాంబాబు జమ చేపించారు. కానీ ఏడు నెలలైనా మరుగుదొడ్డి నిర్మాణానికి నోచుకోలేదని, మరుగుదొడ్డి లేక గ్రామ సమైక్య మండల సమైక్యలు మీటింగ్ లకు, శిక్షణల సమయంలో ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయమై నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏపిఎం రాంబాబు పై ఎమ్మెల్యే కు దామాల దయాకర్ రావు, వేము రాంబాబులు ఫిర్యాదు చేయగా ఆయనపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా ఐకెపి మండల సమైక్య సమావేశాలు శిక్షణ సమావేశాలు సమయాన్ని తగ్గించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ విషయమై సమయాన్ని తగ్గించి మహిళలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఏపీఎంకు ఆదేశించారు. అదేవిధంగా గురుకులంలో కోతుల బెడదను తగ్గించేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు ఉదయం, సాయంత్రం మధిర డిపో బస్సులు రప్పించాలని కళాశాల, స్కూలు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలపడంతో సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో రాత్రి వేళలో వైద్యులు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రైవేటు పాఠశాల బస్సులలో స్థాయిని మించి అదనంగా ఎక్కించి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని ఎమ్మెల్యే కు తెలిపారు. ఈ విషయమై ఎంఈఓ సమస్య ను పరిష్కరించాలని ఎంఈఓ కు ఆదేశించారు. సమస్యలపై ఎమ్మెల్యే స్పందించి అధికారులకు తగు చర్యల నిమిత్తం ఆదేశించారు.

## మార్నింగ్ వాక్ కార్యక్రమంలో మట్టా రాగమయి దయానంద్

కల్లూరు, జూలై 14, ప్రభాతవార్త:

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మార్నింగ్ వాక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం ఉదయం 6:00 కి పట్టణ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజలతో మమేకమై వారి సాధకబాధకాలు తెలుసుకొని వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తూ మార్నింగ్ వాక్ ముందుకు సాగింది. అంబేద్కర్ కాలనీ నుండి కప్పల బంధం రోడ్డు మీదుగా పుల్లయ్య బంజర రోడ్డు ఎల్లంకి ఎస్టేట్ మీదుగా ఆంధ్ర బ్యాంకు రోడ్డు నుండి కృష్ణ ఇంటికి చేరుకున్నారు. అనంతరం రైతు వేదిక వద్దకు అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, మండల యువజన సంఘం అధ్యక్షుడు ఆళ్ళకుంట నరసింహారావు. మండల కాంగ్రెస్ నాయకులు, పొట్రు అర్జునరావు, మరకట్ల బాలశౌరి, మట్టా రామకృష్ణ, శివకుమార్, దేవరపల్లి వెంకటేశ్వరరావు,పొన్నూరు వెనకేశ్వరరావు, దామల రాజు, బైర్ల కాంతారావు, అధికారులు పాల్గొన్నారు.





# ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

కొత్తగూడెం, జూలై 14 – ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

1. సుజాతనగర్ మండల పరిధిలోని వేపలగడ్డ గ్రామం వద్ద నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి కి సంబంధించి 0.7 కుంటల భూమి కోల్పోయిన చెట్టుపల్లి ప్రభాకర్ రావు అనే రైతు తాను కోల్పోయిన భూమికి నష్టపరిహారం ఇప్పటివరకు అందలేదని, కావున త్వరితగతిన నష్టపరిహారం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం కొత్తగూడెం ఆర్డీవో కు ఎండార్స్ చేయడం జరిగింది.

2. కొత్తగూడెం ఎన్కె నగర్ లో నివాసం ఉంటున్న సాకా ఠాగూర్ గత సంవత్సరం ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి కే ఎల్ ఆర్ కళాశాల నందు జాయిన్ అయ్యానని, కానీ అనారోగ్య కారణం చేత కళాశాలకు వెళ్లలేకపోయానని, తన ఒరిజినల్ సర్టిఫికెట్ల కోసం కళాశాలలను సంప్రదించగా మొత్తం ఫీజు చెల్లిస్తేనే తనకు సర్టిఫికెట్లు ఇస్తామని తెలియజేశారని, తన తల్లిదండ్రులు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నామని కావున తనకు తన యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇప్పించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి సెక్షన్ సూపర్డెంట్ కు ఎండార్స్ చేశారు.

3. పాల్వంచ మండలం యానం బైలు గ్రామంలో నివాసం ఉంటున్న ముగితే గురవయ్య తనకు పూర్వీకుల నుండి వారసత్వంగా రాజాపురం గ్రామం శివారులో సర్వేనెంబర్ 107/72/1 లో ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నదని, ఆ వ్యవసాయ భూమిని సేద్యం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తమ భూమికి నలువైపులా ఉన్న వ్యక్తులు తన వారసత్వ భూమిని ఆక్రమించుకున్నారని కావున తమ భూమిని సర్వే చేసి తన ఐదు ఎకరాల భూమికి హద్దులు నిర్ణయించేటట్లు చర్యలు చేపట్టాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.

4. ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో నివాసం ఉంటున్న కుంజా తిరుపతమ్మ తాను ఒక నిరుపేద గిరిజన మహిళనని, పేదరికం వలన బ్రతుకు దుర్భరంగా మారినందున బ్రతుకుతెరువు కొరకు ఏదైనా పథకం క్రింద రుణం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఐటిడిఏ పిఓ కు ఎండార్స్ చేశారు.

5. అశ్వరావుపేట మండలం పేరాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కొంతమంది ప్రజలు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కొరకు ఎంపిక చేసిన జాబితా నుండి అనర్హులను తొలగించి, తమ గ్రామమునందు గల నిరుపేదలకు, వితంతువులు మరియు వికలాంగుల పేర్లు జాబితాలో చేర్చాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం హౌసింగ్ పిడి, అశ్వరావుపేట ఎంపీడీవోకు ఎండార్స్ చేయడం జరిగింది.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో విత్తనాలు చల్లిన రామవరం పాఠశాల విద్యార్థులు

**- జిల్లాలో విస్తృతంగా విత్తనాల సేకరణ కార్యక్రమం**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 14 – ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శనంలో ప్రకృతి పరిరక్షణకు భాగస్వాములుగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో, ఇటీవల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విత్తనాల సేకరణ పై ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఆచరణాత్మకంగా తీసుకుంటూ రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సేకరించిన విత్తనాలను సోమవారం గరీబ్‌పేట్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో జల్లడం జరిగింది. విద్యార్థులు స్థానికంగా సేకరించిన టేకు, చింత, గానుగ, వేప మరియు పనస విత్త నాలను ప్రత్యేకంగా ఎంపిక చేసి వాటిని అటవీ ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా పునరావసం చేయాలని దృష్టితో చల్లారు. వర్షాకాలాన్ని అనుకూలంగా భావించి, విత్తనాల అభివృద్ధికి సహాయకంగా ఉండే ప్రదేశాలను అటవీ శాఖ సహకారంతో గుర్తించి అక్కడ చల్లడం జరిగిందని రామవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ప్రభుదయాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్ బాబు, శంకర్ మరియు ఇతర సిబ్బందితో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

**- మృతుల చిత్రపటాలకు నివాళులు**

కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషనర్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి బాధిత కుటుంబాలను సోమవారం పరామర్శించారు.లాల్య తండా లో గుగులోత్ దేవుజ దశదిన కార్యక్రమంలో పాల్గొని దేవుజ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెం ట్ దమ్మాలపాటి సత్యనారా యణ, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, తోటకూరి శివయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, చామంతుల విశ్వనాథం, మాలోత్ రామచందర్, భూక్య శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రేపల్లెవాడ గ్రామంలో బానోత్ తావూరియా దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్య క్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయ కులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టియు ముందంజ

**- జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు**

కామేపల్లి,జూలై 14 ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల సమస్య లను పరిష్కరించడంలో పిఆర్టి యు ఎల్లప్పుడూ ముందు ఉంటుందని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు అన్నారు. కామేపల్లి మండలంలో సోమవారం సంఘ సభ్యత్వ నమోదు, జనరల్ ఫండ్ క్యాంపియన్‌లో భాగంగా కొమ్మినేపల్లి, గోవింద్రాల, పొన్నెకల్, పాత లింగాల కేజీబీవీ, కామేపల్లి, మద్దులపల్లి,ము చ్చర్ల ఉన్నత పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న ఉపా ధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్లులు,సరెండర్ లీవ్ బిల్లులు ,జిపిఎఫ్, శాలరీ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, అదేవిధంగా పెండింగ్లో ఉన్న డిఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని,బదిలీలతో కూడిన ప్రమోషన్లు ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు కెవి రమణ,లాకావత్ బాలాజీ, ఎల్ సతీష్, కోటేశ్వరరావు ,వెంకట్ వెంకట్ రెడ్డి, హరి ప్రసాద్, గుడిపూడి శ్రీనివాసరావు, ఎన్.వెంకన్న, ,మురళీధర్ రెడ్డి, హరికృష్ణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిట్టల రాములు, తేజావత్ వెంకన్న తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.




# నేలకొండపల్లిని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దుదాం

**- నేలకొండపల్లి అభివృద్ధి సాధిద్దాం టీం సభ్యులు వెల్లడి**

నేలకొండపల్లి, జూలై 14 ప్రభాతవార్త :



నేలకొండపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేలకొండపల్లి అభివృద్ధి సాధిద్దాం టీం సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లకు వారు వినతి పత్రం అందజేశారు.120 మైక్రాన్ ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించి, జనపనార (జ్యూట్ ) పేపర్ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహించాలని వారు చెప్పారు. మన గ్రామం మన బాధ్యత అనే భావనతో అందరు ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి అభివృద్ధి సాధిద్దాం టీం సభ్యులు స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు ఏటుకూరి రామారావు, కడియాల నరేష్ ,దుడ్డెల రవికుమార్ , శీలం దుర్గాప్రసాద్, కొడవటిగంటి శివయ్య, సోడేపొంగు ప్రశాంత్, పగిడికత్తుల ఈదయ్య షేక్. జహీర్, కొవ్వూరి శివ, దుడ్డేల సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బచ్చోడు గ్రామ శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాలపై ప్రజావాణిలో ఫిర్యాదు.!

**- విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా పాఠశాల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి.!**

తిరుమలాయపాలెం, జూలై 14 (ప్రభాతవార్త) :



బచ్చోడు గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న శ్రీ చైతన్య విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలని బచ్చోడు గ్రామానికి చెందిన గ్రామస్తులు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రజావాణిలో డిప్యూటీ తాహసిల్దార్‌జి.సుధీర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో ప్రైవేట్ పాఠశాలల పేరుతో విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని, విద్యార్థులను అద్దె గదులలో ఇరుకు గదులలో పెట్టి వెలుతురు గాలిలేని గదిలలో ఉంచి ఇబ్బందులు గురి చేస్తున్నారని, వేళల్లో విద్యార్థుల వద్ద నుంచి విద్య పేరుతో డబ్బును లాగుతూ వారి జీవితాలతో ఆడుకుంటున్నాడని, ఆ స్కూల్ యజమానిపై చర్య తీసుకొని స్కూల్ లైసెన్స్ ను రద్దుచేసి, విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును కలిగించాలని వారి ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వారు బానోత్. రవి (ఆర్మీ రవి) న్యూ డెమోక్రసీ నాయకులు గొర్రెపాటి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సిస్మిక్‌జోన్-3లో బహుల అంతస్తుల నిర్మాణం...

## - జీప్లస్‌టెన్ నిర్మాణాలు భధ్రమేనా



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 14 ః** భూకంపతీవ్రత ఆధారంగా భారతదేశవ్యాప్తంగా భూభాగాన్ని ఐదుజోన్లుగా విభజించారు. ఇందులో తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా భూకంపకేంద్రంగా ఉన్న మేడారం పరిధిలోని భద్రాద్రికొత్తగూడెం జిల్లాతో పాటు ఖమ్మం జిల్లా కూడా సిస్మిక్‌జోన్-3 పరిధిలో ఉన్నట్లుగా భారతప్రభుత్వం పేర్కొంది. భూకంపం సంభవించిన పరిస్థితుల్లో ప్రమాదతీవ్రత మధ్యస్థంగా ఉంటుందని నిర్ధారించినప్పటికీ సిస్మిక్‌జోన్-3 పరిధిలో జరిగేటువంటి నిర్మాణాల నిర్థిష్ట ఎత్తును 15మీటర్లకు మించకుండా ఉండేవిధంగా పరిధి విధించింది. ఇందుకు గాను నిర్మాణాల్లో పాటించాల్సిన నియమనిబంధనలకు సంబంధించి నిర్మాణ తీరును బట్టి పలు కీలక సూచనలు




చేసింది. ఇన్ని ప్రమాణాలను కాదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ రంగ సంస్థ పరిధిలో టౌన్‌షిప్ నిర్మాణం కోసం జరుగుతున్న పనులు ఆశ్చర్యకరంగా కొనసాగుతున్నాయి. మణుగూరు, పినపాక మండల సరిహద్దుల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బీటీపీఎస్ సంస్థ తన కార్మికులకోసం నూతనంగా నిర్మిస్తున్న భవనాలు పంచాయతీరాజ్, సిస్మిక్‌జోన్-3 నిబంధనలకు పూర్తివిరుద్ధంగా కొనసాగుతున్నాయి. దేశవ్యాప్తంగా పంచాయతీలలో భూమి నుంచి 10మీటర్ల ఎత్తులోపు మాత్రమే భవన నిర్మాణాలు జరగాల్సి ఉంది. సిస్మిక్‌జోన్-3లో సంబంధిత నిర్మాణ ప్రాంత భూమి స్వభావం ఆధారంగా 15మీటర్ల ఎత్తువరకు నిర్మాణం కొనసాగించుకునేందుకు ఇంజనీరింగ్ విభాగంలోని ఐఐటీ, ఎన్ఐటీ సంస్థల పరిశోధనల ఆధారంగా అనుమతులు లభించే అవకాశముంది. బీటీపీఎస్ టౌన్‌షిప్ నిర్మాణంలో ఈ రెండు నిబంధనలు ఉల్లంఘించినట్లుగా జరుగుతున్న నిర్మాణాలు పరిస్థితిని తేటతెల్లం చేస్తున్నాయి. 811మంది కార్మికులకు ఆవాసం కల్పించే విధంగా జరుగుతున్న జీప్లస్‌టెన్ నిర్మాణంలో 11బ్లాకుల నిర్మాణం అత్యంత వేగంగా కొనసాగుతున్నాయి. రూ.600కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న టౌన్‌షిప్‌లో పూర్తిస్థాయి కార్పోరేట్ వస్తువులను కార్మికులకు అందించే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నప్పటికీ స్థానికంగా ఉన్న పరిస్థితులను సరైన రీతిలో అంచనావేశారా లేదా అన్నది అంతుపట్టకుండా ఉంది. 33మీటర్ల ఎత్తుతో జరుగుతున్న జీప్లస్‌టెన్ నిర్మాణాలు నాణ్యతాలోపాటు ఉన్నాయాలేవా అన్నది పక్కనపెడితే భూకంప తీవ్రతలకు అనుగుణంగా ఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ల బృందం స్థానికంగా నిర్వహించిన సర్వే ఆధారంగా వారిచ్చిన సూచనల మేరకు ఫైల్‌ఫౌండేషన్ విధానంలో కార్మిక ఆవాసాలకు గట్టిపటిష్టతతో ఈ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు బీటీపీఎస్ అధికారులు వివరణ ఇస్తున్నారు. వాస్తవంగా ఎప్పుడో ఒక్కసారి సంభవించే భూకంపాల తీవ్రత సిస్మిక్‌జోన్-3లో ఆఒక్కరోజుకో, ఆఒక్క గడియకో సంబంధించింది అయ్యిండొచ్చు కానీ మణుగూరు లాంటి ప్రాంతంలో ఈతీవ్రత అనేది మరింత భిన్నంగా ఉంటుందన్నది స్థానికుల వాదన. గోదావరి పరివాహక ప్రాంతానికి సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనులకు సరిగ్గా మధ్యభాగంలో ఉన్న బీటీపీఎస్ ప్రాంతంలో నిత్యం సిం గరేణిలో జరుగుతున్న బ్లాస్టింగ్‌ల మూలంగా ప్రతిరోజు భూకంపం వచ్చినట్లుగానే భావించాల్సి ఉంటుంది. స్థానికంగా మణుగూరుఓసీ విస్తరణ బీటీపీఎస్‌కు అతిచేరువగా విస్తరిస్తుండగా, ఓసీ-2, ఓసీ- 4 గనుల్లో జరుగుతున్న బ్లాస్టింగ్‌ల తీవ్రత ఇప్పటికే అనేక సమీప గ్రామాల్లో తీవ్రప్రభావం చూపి ఇండ్లు బీటలువారుతున్నాయి. రానున్న అతికొద్దికాలంలో బీటీపీఎస్ టౌన్‌షిప్‌కు రెండుపక్కలా బ్లాస్టింగ్‌లు కొనసాగితే ఈ తీవ్రత మరింత ఎక్కువవుతుందన్నది నిర్వివాధాశం. అనేక ప్రతికూల పరిస్థితుల్లో కొనసాగుతున్న ఈ బహులఅంతస్తుల నిర్మాణాలపై మరోసారి పునరాలోచించాల్సి ఉంది. ఈ విషయమై మణుగూరు బీటీపీఎస్ సీఈ బిచన్నను వివరణ కోరగా ఇలా స్పందించారు..

### - బీటీపీసీఎస్ సీఈ బిచ్చన్న



విద్యుత్‌సౌధ నుంచి వచ్చిన సూచనలు, అనుమతులతోనే బీటీపీఎస్ టౌన్‌షిప్ నిర్మాణం కొనసాగుతుంది. ఐటీ ఢిల్లీ వారి సూచనలు, నిర్మాణశైలిపై వారిచ్చిన డిజైన్ ఆధారంగానే కార్మికులకు అన్నివస్తువులతో ఆధునిక హంగులతో అన్నిసౌకర్యాలు వారికి చేరువచేస్తూ కొత్తఒరవడితో బీటీపీఎస్ టౌన్‌షిప్ రూపుదిద్దుకుంటుంది. సిస్మిక్‌జోన్-3తో పాటు స్థానిక సింగరేణి బ్లాసింగ్‌లను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఎటువంటి భయాందోళనలకు తావులేని విధంగా నిర్మాణాలు జరుగుతున్నాయి.

# రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మా బాధ్యత

**-కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనేది మా సంకల్పం.**
**-పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం**
**-రూ.6,632 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**
**-4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు అందజేత**
**-మండలములో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**





**చింతకాని, ప్రభాత వార్త జూలై 14:** రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మా బాధ్యతని .. ఆ క్రమంలో మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు...రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు సోమవారం చింతకాని మండల కేంద్రంలో రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇండ్లు లేని నిరుపేదలు ఉండటానికి వీలు లేదని, ప్రభుత్వ సహకారంతో ప్రతి పేదవాడికి ఇండ్లు ఉండాలని ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టిందని అన్నారు... గత పాలకుల హయాంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వ హించిన పాదయాత్రలో ఇండ్లులేక భ యాందోళనలతో గడిపిన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రతి వారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు... గ్రామ పెద్దలను పిలిచి వారి సమక్షంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలని అ న్నారు. రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో



చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, 104 చోట్ల యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటుకు మంజూరు చేసుకున్నామని, మహిళల కోసం 6 వేల 632 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వం పునరుద్ధరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్య ంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. మధిర నియోజకవర్గంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 2 మెగా వాట్ల ప్లాంట్ ఉత్పత్తి ఒప్పందం చేశామని అన్నారు.20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య మాట్లాడుతూ అందుకున్న విజయం అందరికి పంచుద్దాం అనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాలు దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నారని అన్నారు. గత ఏడాది కంటే 202425 సంవత్సరంలో 6 వేల కోట్లు అధికంగా రుణాలు తీసుకున్నా రని అన్నారు. ప్రతి గ్రూప్ కు 5 లక్షల వరకు వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు. ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఆరోగ్యంగా మహిళలు బలోపేతం కావాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు, సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలని అన్నారు.

### -వడ్డీ లేని రుణాలు అందించిన ఘనత భట్టిదే

### -వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో మరోసారి డిప్యూటీ సీఎం ప్రవేశపెట్టారని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో డిప్యూటీ సీఎం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఆనంతరం మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేయగా,అందులో చింతకాని మండలం 964 మంది సభ్యులకు ఒక కోటి 22 లక్షలు, బోనకల్ మండలం 853 మంది సభ్యులకు 95 లక్షలు, ముదిగొండ మండలం 1088 మంది సభ్యులకు ఒక కోటి 42 లక్షలు, ఎర్రుపాలెం మండలం 918 మంది సభ్యులకు ఒక కోటి 33 లక్షలు, మధిర మండలం 767అని సభ్యులకు ఒక కోటి రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను అందుకున్నారు. మధిర నియోజకవర్గానికి చెందిన 40 మంది స్వయం సహాయక సభ్యులకు చెందిన లోన్ భీమా 36 లక్షల 21 వేల వంద రూపాయల చెక్కును, బోనకల్ మండలం లబ్ధిదారునికి 10 లక్షల ప్రమాద భీమా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా కలెక్టర్ అనుదీప దురిశెట్టి, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, చింతకానిఎంపీడీఓ సి.హెచ్. శ్రీనివాస్ రావు, తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి , సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఏఎన్ఎం కళావతి



కారేపల్లి జూలై 14 ప్రభాతవార్త :

పౌష్టికాహారాన్ని సమతుల్యంగా వినియోగిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని ఏఎన్ఎం కళావతి అన్నారు. మండల పరిధిలోని మాదారం పల్లె దవాఖాన యందు సోమవారం వి.హెచ్.ఎస్.ఎన్.సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం మాట్లాడుతూపోషక పదార్థాలు మనిషి వయసును బట్టి చేసే పనిని బట్టి అవసరమైన మోకాదులో తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే స్త్రీ, పురుష అవసరాలలో కూడా వ్యత్యాసం ఉంటుందని శారీరకంగా కష్టపడి బరువుపని చేసేవారికి తేలిక పని చేసే వారికంటే సుమారు 1 1/2 రేట్లు అధిక పోషక పదార్థాలు అవసరమన్నారు. పెరిగే పిల్లలకు, గర్భిమిలకు, పాలిచ్చే తల్లులకు పోషక పదార్థాల అవసరం ఎక్కువ అని తెలిపారు. వృద్ధాప్యంలో శక్తి, క్రొవ్వు పదార్థాలు తక్కువ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రధానంగా అమ్మాయిలకు వయసు 21 సంవత్సరాలు దాటిన వారికి వివాహం చేయాలన్నారు. బాల్యంలో వివాహాలు చేస్తే శరీరం ఎదుగుదల పిల్లలు అనారోగ్యం పాలు అవుతారన్నారు. ఇటీవల కాలంలో తరచుగా గుండెపోటుతో మృత్యువాత పడుతున్నారని ప్రతి ఒక్కరూ బీపీ షుగర్లు పరీక్షలు చేయించుకొని మందులు వాడాలన్నారు. ఈ సమావేశంలో ఏఎన్ఎం పుష్ప అంగన్వాడీ టీచర్లు తుమ్మలపల్లి అనంతమ్మ జమీల వేగం మమత ఆశాలు కుమారి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత మండే పూడినీ పరామర్శించిన టిడిపి అధికార ప్రతినిధి

కారేపల్లి జూలై 14 ప్రభాతవార్త :



సింగరేణి మండల టిడిపి అధ్యక్షుడు జిల్లా నాయకులు మండెపూడి శ్రీనివాసరావు ను తెలంగాణ టిడిపి జాతీయ అధికార ప్రతినిధి టీటీడీ పాలక మండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి రాష్ట్ర ఐటీడీపీ అధ్యక్షులు హరికృష్ణ జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ రామనాథన్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు సోమవారం ఖమ్మంలో పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాద్ లో వైద్య చికిత్స పొంది ఖమ్మం విచ్చేసిన శ్రీనివాసరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు , రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కాపా కృష్ణ మోహన్ గుత్తా సీతయ్య గారు హనుమంతరావు పూర్ణచంద్రరావు, వీరితోపాటు గంగారబోయిన శ్రీనివాసరావు, మారబోయిన రాము, సక్రు, నరేష్, లావణ్య, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మైనారిటీ నేత చేయూత

**- బియ్యంతో పాటు 5000 నగదు సహాయం**



కారేపల్లి జూలై 14 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన:కారేపల్లి భరత్ నగర్ కాలనీ చెందిన మైప బాల్ రాజు కుటుంబానికి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ 50కేజీల బియ్యంతో పాటు 5000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ ....మండల కేంద్రం కారేపల్లి లో భరత్ నగర్ కాలనీ చెందిన మైప బాలరాజు మరణ వార్త చాలా బాధాకరమని వారి కుటుంబాన్ని ఎల్లప్పుడు అండగా ఉంటామని గౌస్ ఉద్దీన్ అన్నారు ఆపదలో ఉన్నారు అ మాటలు నా చెవిలో వినపడగానే వారి ఇళ్లలో ముందుండే వ్యక్తి నేనేనని అన్నారు గ్రామాలలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని గౌస్ దీన్ పేర్కొన్నారు పేదవారి కుటుంబాలలో తన వంతు ఆర్థిక సాయం చేయడానికి నేను ఎల్లప్పుడు ముందు ఉంటానని ఆయన పేర్కొన్నారు కారేపల్లి గ్రామంలో వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డొంకెన రవీందర్ గౌడ్ తెలంగాణ ఉద్యమాలు నాయకు సోమందల నాగరాజు మైఫా పీరయ్య పొకిల యజేందర్ ఎండి కలియుల్లా ఖాన్ అబ్దుల్ వాహ్ షేక్ అజార్ ఫిరోజ్ ముస్తఫ్ మైపా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అత్మీయ భరోసాకు ఈజీఎస్‌తో లింక్ వద్దు

**- కూలీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

కారేపల్లి జులై 14 ప్రభాతవార్త:




రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయకూలీలకు ఇచ్చే ఇందిర అత్మీయ భరోసాకు ఈజీఎస్ పనితో సంబంధం పెట్టవద్దని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లి భరత్ నగర్‌కాలనీలో వ్యవసాయకూలీలతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా భూమిలేని పేదలందరికి రూ.12వేలు అందించాలన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, వారి పేర్లను గోప్యంగా ఉంచటంలో మతలబు ఏమిటని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2500 అమలుకు నోచుకోవటం లేదన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఉపాధి పని దినాలు 200 రోజులు కల్పిస్తూ రోజు కూలి రూ.600 చెల్లించాలని కోరారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు ఇల్లంగి పిచ్చయ్య, పాసిన్ని నాగేశ్వరరావు, ముఠామేస్త్రి తొగర ఉప్పమ్మ, సోమందుల నిర్మల, కోపుల సుజాత, రాయల రాంబాయి, తొగరు సుజాత, తొగరు రోశమ్మ, అనంతగిరి హైమ, తులసిమొగ్గ శ్రీరాములు, బేతమల్ల ఎల్లయ్య, కృష్ణ, సాంబ, జనార్ధన, చంద్రకళ తదితరుల పాల్గొన్నారు.

## 17న కోటమైసమ్మ తల్లి జాతర దుకాణాల వేలం



కారేపల్లి జులై 14 ప్రభాతవార్త:

దసరా సందర్భంగా పెద్ద ఎత్తున జరిగే ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతరలో దుకాణాల ఏర్పాటుకు వేలం పాటను ఈనెల 17వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభిరామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు తెలిపారు. దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు అనుసరించి జాతరలో కొబ్బరికాయలు, పూజసామాగ్రి అమ్మకాలు, లడ్డుపులిహోర అమ్మకాలు, పుట్నాలు, పేలాలు అమ్మకాలు, కొబ్బరిచిప్పలు ప్రోగుకు, మిఠాయిలు అమ్మకాలు, ఐస్ అమ్మకాలకు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 రోజుల పాటు కాలపరిమతి గాను వేలంలో పాల్గనువారు ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గనాలన్నారు. హెచ్చుపోటదారులకు 2లెసెన్స్ హక్కులు కల్పించటం జరుగుతుందన్నారు. బహిరంగ వేలం ను ఆలయ ప్రాంగణంలో 17వ తేది ఉదయం 11 గంటలకు దేవదాయశాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించటం జరుగుతుందన్నారు.

## వార్డ్ ఆఫీసర్లకు ట్రేడ్ లైసెన్సులపై అవగాహన

ప్రభాతవార్త ఖమ్మం:



ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వార్డ్ ఆఫీసర్లకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రెవెన్యూ ఆఫీసర్ పాల్గొని ట్రేడ్ లైసెన్స్ ప్రాధాన్యత, విధివిధానాలు, నగరపాలక సంస్థ అనుమతుల అవసరం తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. ఈ శిక్షణలో అన్ని డివిజన్ల వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ట్రేడ్ లైసెన్స్ ప్రక్రియ, దరఖాస్తు విధానం, పరిశీలన, మంజూరు వంటి అనేక అంశాలపై వార్డ్ ఆఫీసర్లకు స్పష్టమైన అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ శిక్షణను ఏర్పాటు చేశారు. వార్డు స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ మంజూరు ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో ఈ శిక్షణ ఉపయుక్తంగా నిలవనుందని, ప్రజలకు సేవల అందుబాటు పెరిగేలా చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. ప్రజల వద్ద నుండి వచ్చే దరఖాస్తులను పారదర్శకంగా, సమయపూర్వకంగా పరిశీలించి మంజూరు చేసే విధానాలను వివరించారు.

## బహు జనగణమన పుస్తకా ఆవిష్కరణ



ఖమ్మం కల్చరల్ జూలై 14 ప్రభాతవార్త:

సమాజాన్ని చైతన్య పరిచే ఆయుధం పుస్తకమని కొన్ని పుస్తకాలు సభ్యసమాజానికి మార్గదర్శకంగా ఉంటాయని అటువంటి మహోన్నత"కవితా సంకలనం "బహుజననగణమన అని బహుజన ఉద్యమకారులు అన్నారు. ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్, రచించిన దీర్ఘ కవిత సంపుటి ఖిబహుజనగణమనఖి ను ఈ రోజు స్థానిక రోడ్లు భవనాల అతిధి గృహం సమీపంలో ఫులే దంపతుల విగ్రాహాల వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు బహుజనులు సమిష్టిగా ఉంటు రాజ్యధికారం సాధించే దిశగాపయనించాలని బహుజన బావ జాలవాప్తిలో జూలూరిపాత్ర అనిర్వచనీయమని సామాజికఅసమానమలు తొలగి మేమేంతొ మాకంద వాట అని బహుజనులు చైతన్యపరచడానికి ఈ పుస్తకం ఉపకరిస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి రంగరాజు, ములుక సురేష్ ఆంజనేయులుసంగమేశ్వరరావు, గజేంద్రుల నాగేశ్వరరావు. ముజీబ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సానబోయిన శ్రీనివాస్ గౌడ్ సంస్మరణ సభకు హాజరైన టిడిపి శ్రేణులు

ప్రభాతవార్త ఖమ్మం:




సానబోయిన శ్రీనివాస్ గౌడ్ సంస్మరణ సభ పాలేరు ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిటిడి బోర్డ్ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి గారు పాల్గొని ప్రసంగించి ఘననివాళులు అర్పించారు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు కాపా క్రిష్ణమోహన్, ఐ టిడిపి హరిక్రిష్ణ, హాజరై సానబోయిన శ్రీనివాస్ గౌడ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అతిథులు జిల్లా నేతలు మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ గారు ఆది నుంచి పార్టీని అంటిపెట్టుకొని రూరల్ మండలంలో తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడిగా తిరుగులేని సేవలందించారని అంతేకాక తెలంగాణ రాష్ట్ర కమిటీ లో పనిచేశారని నిత్యం ప్రజలలో ఉంటూ పార్టీని బలోపేతం చేయడంలో తనదైన కృషి చేశారని వారి గురించి టీడీపీ నేతలు కొనియాడారు, ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్షుడు మందపల్లి కోటి, పలసం వెంకటేశ్వర్లు, కోపుల్ల నాగేశ్వరావు, ఆర్కోట్ల కొండల్ రావు, నల్లమాస మల్లయ్య, నామ ప్రసాద్, నరాటి బాలక్రిష్ణ, కొలిశెట్టి భిక్షం, మల్లెంపాటి అప్పారావు, కేతినేని హరీష్, గడిపూడి వెంకటేశ్వర్లు, పెనుగొండ ఉపేందర్, గుత్త సీతయ్య, పాలడుగు క్రిష్ణప్రసాద్ , చంద్ర రవి, నాగార్జున శ్రీనివాస్, వాసిరెడ్డి భాస్కరరావు, దోమందుల సామేల్, మల్లాది హనుమంతరావు, రావట్ల సత్యనారాయణ, నల్లమోతు సత్యనారాయణ, నల్లమల రంజిత్, జేమ్స్, అనిల్, రవి, గడిపల్లి మురళి, తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజని, కామ అనిత, మంగమ్మ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొవ్వుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులను నుండి అయన సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం లేకపోవడంతో పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో సెమినార్ హాల్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సెమినార్ హాల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలో టాయిలెట్లు పరిశుభ్రత లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బాయ్స్ విద్యార్థులకు టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బాయ్స్ టాయిలెట్స్ ను వెంటనే నిర్మించాలని అన్నారు. కళాశాల చుట్టు పక్కల దోమల నివారణ మందు పిచికారి చేయించాలని అన్నారు. కళాశాల చుట్టు పక్కల పారిశుధ్యం పనులు వెంటనే నిర్వించాలన్నారు. జూనియర్ కళాశాలలో వెంటనే మెడికల్ క్యాంపు నిర్వహించి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు తగ్గట్టుగా తరగతి గదుల్లో బల్లలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను అభివృద్ధి చేసి విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలకు దూరం కాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భద్రాచలం జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సౌజన్య, పవన్, కళ్యాణ్, గీత, అముల్యా, అనిత, స్వరూప, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ఖమ్మం, జూలై 14, ప్రభాత వార్త :



ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారు లను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సింగరేణి మండలం గుడితండా గ్రామానికి చెందిన కొత్తూరి వీరమ్మ తనకు స్వాతంత్ర్య సమరయోధుల కోటాలో ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగానికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం జెడ్పీ కాలనీకు చెందిన సరికొండ జానకీ రామరాజు తమ ఇంటి నెంబర్ పై వేరే వారి పేరు వస్తున్నదని, తమ ఇంటి నెంబర్ పైన తమ పేరు వచ్చే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం చీమల పాడు గ్రామానికి చెందిన పాటి అనంత రాములు సర్వే నెంబర్ 154/2 లో గల భూమి పూర్తి సర్వే చేసి తన పేరు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసీల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం వైఎస్సార్ కాలనీకు చెందిన బి. ప్రవళిక డబుల్ బెడ్ రూమ్ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మధిర మండలం సిరిపురం గ్రామ ఎస్సీ కాలనీ వాసులు స్మశాన వాటిక ఆక్రమణకు గురైందని, ఇక్కడ అక్రమంగా రేకుల షెడ్డు వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్ మధిరకు రాస్తూ వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే. శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి శిక్షణకు ఎంపిక

బూర్గంపహాడ్, జూలై15, ప్రభాత వార్త:



బూర్గంపహాడ్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ మోరంపల్లి బంజర్ పాఠశాల ఉపాధ్యాయుడు తేజావత్ మోహన్ జాతీయ స్థాయి శిక్షణకు ఎంపికయ్యారు. ఇటీవల రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలో సత్తా చాటారు. నూతన అభ్యసన ప్రక్రియలకు సంబంధించి ఉత్తమ ప్రదర్శన అందించిన ఉపాధ్యాయులను రాష్ట్రం నుంచి 10 మందిని జాతీయ స్థాయికి ఎంపిక చేయగా అందులో బూర్గంపాడు మండలం నుంచి తేజావత్ మోహన్ ఎంపిక కావడం విశేషం. వీరు జూలై 16 నుంచి ఆగస్టు 5 తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్ నిర్వహించే శిక్షణలో పాల్గొనున్నారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులు జాతీయ విద్యా విధానం అమలు, భారతీయ కళలు, సంస్కృతి, వారసత్వం పై సైద్ధాంతిక అధ్యయనం, చారిత్రక కట్టడాలు, మ్యూజియంలకు విద్యా పర్యటనలు, విద్యను సంస్కృతితో అనుసంధానించే ప్రాజెక్టుల రూపకల్పన వంటి అంశాల్లో శిక్షణ పొందనున్నారు. ఈ సందర్భంగా డీఈవో వెంకటేశ్వర చారి, ఎంఈఓ వై. సింహారాజు, పీఆర్టీయు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు భాస్కరరావు ప్రత్యేకంగా అభినందించారు.

# రేగాను పరామర్శించిన భద్రాద్రి బీఆర్ఎస్ నేతలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



పినపాక మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ చనిపోయిన విష యం తెలిసిందే...కాగా సోమ వారం కరకగూడెంలోని రేగా స్వగృహం నందు భద్రాచలం బీఆర్ఎస్ నేతలు రేగా కాంతారావును పరామర్శించి తమ సంతాప సానుభూతిని వ్యక్తపరిచారు. నర్సమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో భద్రాచల మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, యూత్ కార్యదర్శి బద్ది బాబి, రైతు సంఘం నాయకులు అయినాల రామకృష్ణ, కిషోర్ తదితరులు ఉన్నారు.

# హత్య కేసులో నిందుతునికి జీవితకాలం జైలు శిక్ష

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త:

ఖమ్మం పట్టణం బి. కె. బజార్ కు చెందిన ముగ్గురు నిందితులు ఏ 1ఊళ్ళోజు నాగరాజు (36 ) ఏ 2 పిరంగి సాయి ( 26) ఏ 3 పిరంగి కుమార్ (32) వీరు నిందితులు. వీరిలో ఏ 1ఊళ్ళోజు నాగరాజు (36)కి హత్య కేసు లో నిందితునికి జీవిత కాలం జైలు శిక్ష తో పాటు రూ 10, వేల రూపాయిల జరిమాన విధిస్తూ, మిగత నిందితులపై కేసు రుజువు కాకపోవడంతో వారి పై కేసు కొట్టి వేస్తూ ఖమ్మం షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రిబ్యూనల్ కోర్టు జిల్లా న్యాయాధికారి డి. రాంప్రసాద్ సోమవారం తీర్పు చెప్పారు. ఫిర్యాది కధనం కోర్టులో పాత కేసు విషయం లో నిందితులు ఫిర్యాది దారుడి కొడుకు ని కొట్టడం వలన అతనికి తీవ్రగాయలు కావడంతో హస్పటల్ మరణించాడని ది 2212024 న వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేయగా, అట్టి కేసు ను విచారించిన న్యాయాధికారి నిందితుడి పై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసి క్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. కృష్ణ మోహన్ రావు వాదించగా, కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ ,కోర్ట్ లైజనింగ్ అధికారు శ్రీకాంత్ ,హోంగార్డు చిట్టిబాబు లు సహకరించారు.

# నేడు బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ


భద్రాచలం, ప్రభాతవార్త :



భారత ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు భద్రాచలం మండల పరిధిలోని ఓటర్ పోలింగ్ స్టేషన్ బూత్ లెవెల్ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున భద్రాచలం మండలం పరిధిలోని అందరూ బూత్ లెవెల్ అధికారులు ఈనెల 15వ తారీకు మంగళవారం నాడు ఉదయం భద్రాచలంలోని డిగ్రీ కళాశాలకు తప్పనిసరిగా రావాలని ఆయన కోరారు.

# దుమ్ముగూడెంలో పర్యటించిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని కమలాపురం, ఎర్రబోరు గ్రామాలలో సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పర్యటించారు. ప్రజలు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారికి మొదటి విడత పనులు పూర్తిచేసుకుని బిల్లులు రాలేదని తెలియజేయగా, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మొదటి విడత బిల్లులను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినా సందర్భంగా గ్రామవాసులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శాలువాతో సన్మానించారు. గ్రామంలో పలు సమస్యలు ఉన్నాయని తెలియజేయగా స్వయంగా ఎమ్మెల్యే సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల కేంద్రంలోని ములకపాడు డిగ్రీ కళాశాల నందు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ సంఘం కమిటీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల నూతన ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ .. ఆదివాసీ ప్రాంతంలో అస్తిత్వం గురుంచి నిరంతరం ఉద్యమించాలని, ఆదివాసీ చట్టాలపైన అవగాహన తెలుసుకుంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. కాగా మండల అధ్యక్షుడిగా పర్సిక గోపాలకృష్ణ ఎన్నికవ్వగా, జిల్లా సాయింట్ సెక్రటరిగా సొందె మల్లుదొరను నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లబోయిన లక్ష్మణ్ దొర, చర్ల మండల అధ్యక్షులు సోడి అనిల్ కుమార్, వెంకటాపురం మండల అధ్యక్షులు తూర్స చంటి దొర, జిల్లా నాయకులు తాటి లక్ష్మణ్, సోడి శ్రీను, రాష్ట్ర నాయకులు వర్స ముద్ద రాజు పాల్గొన్నారు.



# బూత్‌స్థాయి అధికారులకు శిక్షణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని బూత్ స్థాయి అధికారులకు సోమవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణా సమావేశంలో ఎలక్షన్ కమీషన్ నూతనంగా ప్రవేశపెట్టిన ఓటర్ నమోదు యాప్‌పై అధికారులకు శిక్షణ కల్పించారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల సవరణ, మృతిచెందిన వారి పేర్లు తొలగింపు తదితర అంశాలను అందులో పొందుపరిచే విధానంపై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్‌రామ్, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఎంపీవో రామకృష్ణ, పలువురు బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలను బలిగొంటున్న మూలమలుపు

## -రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ఇల్లందుటౌన్, ప్రభాతవార్త :



ఇల్లందు పట్టణం పెద్దమ్మ గుడిమూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం వేగంగా విద్యుత్ స్తంభాన్ని సోమవారం రాత్రి ఢీకొట్టింది. ఈ ఘటనలో గార్ల మండలం సిరిపురానికి చెందిన సాగర్ అనే వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తి తీవ్ర గాయాలు అవ్వడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఇల్లందు మండలం రొంపేడు నుంచి గార్ల మండలం సిరిపురానికి వెళ్తున్న ముగ్గురు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న క్రమంలో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. ప్రమాదకరమైన ఈ మూలమలుపుకు సంబంధించి గతంలో సైతం అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా ఈ మూల మలుపుకు సంబంధించి అధికారులు వాహనదారులకు ప్రమాద హెచ్చరికలను ఏర్పాటు చేయాలని సరైన లైటింగ్ పెట్టాలని వాహనదారులు కోరుతున్నారు.